# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు మంత్రి నారాయణ సూచనలు

2


సంపుటి:13 | సంచిక:175 | శుక్రవారం | నవంబర్ 15, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana


# కోట్ల రూపాయల బకాయిలు..





## కొత్తవారికి సభ్యత్వం లేదు..

ఉన్నవారంతా వారి వారే నంట..
ఉద్ధరించడానికి ఐజేయు యూ ఉందట ..
అందుకోసం ఏదయినా చేస్తారట..
దండలేసుకోవడానికి డెహ్రాడూన్ వెళ్లారట..
ఇక్కడ ఉన్న దరిద్రం తొలగించేది లేదు..
డెహ్రాడూన్ వెళ్లి సుదీర్ఘంగా చర్చలట..
ఇక్కడ దోచుకున్నారా...
దాచుకున్నారా ..లెక్కలేదు..
ఉన్న అప్పులు తీరేదెలా...
కొత్త అప్పులు కట్టేదెలా..
కార్మిక శాఖ అనుమతి లేదు...
కోరికలన్నీ తీరుస్తాననడంలో...?
సొమ్ము ఏపీది సోకులు తెలంగాణ వారిది..
వారు తన్ని తరిమివేసినా వారే వీరికి మార్గదర్శనం..
దేనికోసం... ఎవరి కోసం ఇదంతా..

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పారు అనాటి పెద్దలు.ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాద కులనూ హెచ్చరించిన యోధులున్నారు.ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరిన పాత్రికేయుడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొట్టి నట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది.

అంతటి విలువను కలిగిన పత్రికలలో పనిచేసి ప్రజా సమస్యలు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిస్కారం కొరకు ఎంతో కొంత కృషి చేయుట లో పత్రిక ల పాత్ర చాలా కీలకమైనదని ఆనాడు ఉండేది. ఒక సమస్య పరిష్కారం కేవలం పత్రిక లో ప్రచురితమైతే ఆ కథనాలకు కచ్చితంగా సంబందిత అధికారులు లేక ఆ సమస్య కు మూలమైన వారు తప్పు ఒప్పులు బట్టి తగిన చర్యలు తీసుకుని తీరాల్సిందే. అదే పత్రిక గొప్పతనం. స్వాతంత్ర్య పోరాటం లో కూడా పలు పత్రికలు తమ ప్రతిభను చూపించి పోరాట స్ఫూర్తిని చూపించారు. అలానే ఎందరో పాత్రికేయులు తమ ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగింది. ఇలా జరుగుతున్న పరిణామాల నేపధ్యంలో పతనమవుతున్న పాత్రికేయు విలువలు అకారణంగా పోతున్న పోగొట్టుకుం టున్న ప్రాణాలను కొంత మేర నియంత్రణకై అన్ని వర్గాలకు సంఘాలు ఉన్నట్లు జర్నలిస్టుల సంఘాలు వెలిసాయి. అయితే ఆ సంఘాలు స్థాపనకు ఆనాటి ప్రభుత్వ పెద్దలు కూడా పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించి పాత్రికేయ కుటుంబాలకు కొంత ఊరట క్షల్పించారు. అందుకు అనేకమంది పాత్రికేయలు హాయిగా జీవించే అవకాశం ఉందని అసపడ్డారు.

కానీ నాటి నుండి నేటి వరకు అన్నీ పరిస్థితులు గమనిస్తే జర్నలిస్టుల సంక్షేమం అన్నది చిట్టచివరి జర్నలిస్టు వరకు వచ్చే సరికి అందని ద్రాక్ష పుల్లనా అన్నట్లు తయారైనది. దీనికి కారణాలు ఉన్నాయి. వాస్తవానికి జర్నలిస్టుల సంఘాలు ఎంత మంది జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉన్నాయన్నది అనే దానికంటే అక్కడ జరుగుతున్న లోపాలు చూస్తే ఆచర్యపడాల్సిన దుస్థితి నెలకొంది. కారణం సంక్షేమం ముసుగులో సంక్షోభం సృష్టించి జర్నలిస్టుల జీవితాల్లో చీకట్లు నింపే విధంగా తయారయ్యారు.

మిగతా 2లో

## కర్మ ఎంత బలంగా ఉంటుందో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం -పవన్ కల్యాణ్



2

## శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు..

మండలిలో వైసీపీ నేతలపై మంత్రి నారా లోకేశ్ ఫైర్



## పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టడమే మా లక్ష్యం

### ఆయుధ కర్మాగార ప్రాజెక్ట్ ఏర్పాటు ద్వారా యువతకు 6 వేల ఉద్యోగాల కల్పన

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి





ట్రైకార్ ఛైర్మెన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి పోలవరంలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి, పోలవరం

పోలవరం నియోజకవర్గాన్ని అభి వృద్ధిలో ఆదర్శంగా నిలపడమే లక్ష్యంగా తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పోలవరంలో ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ప్రారంభించారు. పోలవరం నియోజకవర్గం పరిధిలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతంలోని 6 వేల మంది యువతకు ఉద్యోగాల కల్పనకు దోహదం చేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని, పోలవరం నియోజకవర్గం అభివృద్ధి దృష్ట్యా ప్రాజెక్ట్ ఏర్పాటుకు సహకరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో



# పోరాట యోధుడు రఘురామకృష్ణంరాజు

సమస్యలను, సవాళ్ల ను ఎదురించి నిలబడిన యోధుడు రఘురామకృష్ణంరాజు
వేధింపులకు భయపడి ఉంటే నేడు ఈ స్థానానికి వచ్చేవారు కాదు
గత పాలకుల ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి రాఘురామ కస్టడీ టార్చర్ ఒక ఉదాహరణ
ప్రశ్నించిన సొంత పార్టీ ఎంపీని హింసించిన ఘటన దేశ రాజకీయాల్లో మరొకటి లేదు
రైలు భోగీ తగలబెట్టి అయినా ఎంపిని చంపాలని నాడు ఆలోచన చేశారు
రఘురామను నాడు రాష్ట్రానికి రానివ్వని వారు నేడు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి వచ్చింది
ఇదే దేవుడు రాసిన స్క్రిప్ట్...ప్రజాస్వామ్య గొప్పతనం
ప్రతిపక్ష హోదా ప్రజలు ఇస్తే వచ్చేది... నాయకులు ఇచ్చేది కాదు
శాసన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సభాపతి కుర్చీకి రఘురామకృష్ణరాజు నిండుతనం తెచ్చారు. డిప్యూటీ స్పీకర్ గా కొత్త బాధ్యతల్లో ఆయన్ను చూ స్తుంటే సంతోషంగా ఉంది. కుర్చీ ఔన్న త్యాన్ని మరింత పెంచేలా సభలో వ్యవహరిం చాలని కోరుతున్నా. ఎంతో మంది యువ నాయకులకు రఘురామకృష్ణ రాజు ఆదర్శంగా నిలుస్తారు' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శాసనసభ ఉప సభాపతిగా ఎన్నికైన రఘురామకృష్ణరాజుకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సభ్యులతో కలిసి రఘురామకృష్ణరాజును సభాపతి కుర్చీవరకు తీసుకెళ్లి ఆసీనులను చేశారు. అనంతరం సీఎం మాట్లాడారు.

ట్రిపుల్ ఆర్ సినిమాలాగే పొలిటికల్ ట్రిపుల్ ఆర్ సంచలనం సృష్టించారు

'సినిమా రంగంలో ఆర్ఆర్ఆర్ చిత్రం ఎంత సంచలనం సృష్టించిందో...నేటి రాజకీయా లలో ఆర్ఆర్ఆర్(రఘురామకృష్ణరాజు) చరిత్ర కూడా అంత సంచలనం సృష్టించింది. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాట ఎంత ఫేమస్ అయిందో రఘురామకృష్ణరాజు చేపట్టిన రచ్చబండ కార్యక్రమం కూడా అలాగే ఫేమస్ అయింది. జీవితంలో ఒక్కోసారి సమస్యలు వస్తాయి.



డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికైన రఘురామకృష్ణ రాజుకు శుభాకాంక్షలు తెలిపి...సహచర నేతలతో కలిసి కుర్చీలో ఆశీనులను చేసిన సీఎం చంద్రబాబు

మిగతా 2లో

# మరాఠా ఎన్నికల ప్రచారంలో తెలుగు 'ఆంధీ'



- మహారాష్ట్ర ఎన్డీఏ కూటమి పక్షాన ప్రచారానికి "పవన్ కళ్యాణ్"
- బీజేపీ పెద్దల అభ్యర్ధనను గౌరవించిన 'జనసేనాని'
- ఈనెల 16, 17 తేదీల్లో పవన్ ప్రచారానికి షెడ్యూల్ ఖరారు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

"యే పవన్ నహీ హై..ఆంధీ హై (అతను గాలి కాదు. తుఫాను)." అని కొద్దినెలల కిందట ఎన్డీఏ ఎంపీల సమావేశంలో ప్రముఖ నటులు, రాజకీయవేత్త, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పరిచయం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలు - 2024, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేసిన అన్ని స్థానాలను గెలుచుకోవడం ద్వారా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ చారిత్రాత్మక విజయంతో రాజకీయ రంగాన్ని తుఫానుగా తీసుకున్నందున ఉరుములతో కూడిన కరతాళ ధ్వనుల మధ్య ఈ వ్యాఖ్య వచ్చింది. సరిగ్గా ఇప్పుడు అదే పొలిటికల్ పెను (ఆంధీ) తుఫాను అస్త్రంగా మహారాష్ట్ర ఎన్నికల్లోనూ విజయం సాధించాలని ఎన్డీఏ కూటమి (బీజేపీ) పెద్దలు ప్రధాని మోదీ, అమిత్ షా వ్యూహం రచించారు. ఇందులో భాగంగా ఇటీవల ఢిల్లీ టూర్ వెళ్ళిన ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ను మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి ఆహ్వానించారు. తనపై నమ్మకంతో వారు అప్పగించే ఎన్నికల ప్రచార బాధ్యతల అభ్యర్ధనపై మారు మాట్లాడకుండా పవన్ కళ్యాణ్ అంగీకారం తెలిపారు.

వారి ఎన్నికల ప్రచారానికి సైతం షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 16, 17 తేదీల్లో పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు. పవన్ ఛరిష్మా అస్త్రంగా...:- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కీలకంగా వ్యవహరించనున్నారు.ఏపీలో ఎన్డీఏ కూటమి ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. కేంద్రంలోని బీజేపీ పెద్దలకు, ఏపీ సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు మధ్య వారధిలా పనిచేసిన పవన్ కల్యాణ్ కూటమి ఏర్పాటు చేయడంలో సక్సెస్ అయ్యారు. అంతేకాకుండా, ఏపీలో ఎన్నికల ప్రచారానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వంటి అగ్రనేతలను తీసుకురాగలిగారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏపీ రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చేసుకుంది. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దయింది. ఈ ఉప ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ ను కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా రద్దు చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్ రద్దు చేస్తూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. అసలేం జరిగిందంటే... ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై మండలి చైర్మన్ మోషేన్ రాజు అనర్హత వేటు వేశారు. వైసీపీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న రఘురాజుపై ఆరోపణలు మోపారు. శాసనమండలి చైర్మన్ నిర్ణయాన్ని ఎమ్మెల్సీ రఘురాజు హైకోర్టులో సవాల్ చేశారు. హైకోర్టు తీర్పుతో... విజయనగరం స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహించాల్సిన అవసరం లేకుండాపోయింది

# పోరాట యోధుడు రఘురామకృష్ణంరాజు

మొదటిపేజీ తరువాయి

వచ్చిన సమస్యలను ధైర్యంగా రఘురామ ఎదుర్కొన్నారు. పారిశ్రామిక వేత్తగా, రాజకీయ వేత్తగా రఘురామకృష్ణరాజు గుర్తింపు తెచ్చుకున్నారు. రఘురామకృష్ణరాజు రాజకీయ కుటుంబం నుండి వచ్చారు. వారి తాత జీఎస్ రాజు 1958 నుండి 64 వరకు ఏపీ లెజిస్లేటివ్ కౌన్సిల్ కు మొదటి డిప్యూటీ చైర్మన్ గా ఉన్నారు. 2019లో నర్సాపురం ఎంపీగా రఘురామకృష్ణరాజు గెలిచారు. ఆయన ఆలోచనా విధానం, వ్యక్తిత్వం వేరు. కల్మషం లేకుండా మాట్లాడతారు. ఏవైనా తప్పులుంటే కుండ బద్దలు కొట్టినట్లు చెప్తారు. గత ప్రభుత్వ తప్పిదాల ను ఎత్తిచూపడంతోనే టార్చర్ అనుభవించారు. గత ప్రభుత్వం టెర్రరిజాన్ని ప్రోత్సహిం చింది. సొంత పార్టీ ఎంపీ విభేదిస్తే ఎవరైనా దూరంగా ఉంటారు. కానీ ఆయనపై వ్యక్తిగ తంగా కక్షగట్టి కుట్ర పన్నారు. బెదిరించి, భయపెట్టాలని చూశారు...అయినా తగ్గలేదు. రాజద్రోహం కేసు పెట్టారు. 2021లో మే 14న ఆయన పుట్టిన రోజునాడే అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందారు. పోలీస్ కస్టడీలో టార్చర్ పెట్టడం సంచలనం అయింది. కొంతమంది ఐపీఎస్ ల ద్వారా ఒక ఎంపీని హింసించిన ఘటన దేశ రాజకీయాల్లో ఎప్పుడూ లేదు...ఇదే మొదటిది..ఆఖరి సంఘటనగా ఉంటుంది. ప్రభుత్వాన్ని కూలదోయడానికి టీవీ5, ఏబీఎన్ తో కలిసి కుట్రలు కుట్రలు చేశారని కేసులు పెట్టారు. కేసు పెట్టిన గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి మధ్యాహ్నంకే అరెస్టు చేశారు. శుక్రవారం వస్తే రాష్ట్రంలో కూల్చివేతలు, అరెస్టులు జరిగేవి. శుక్రవారం సాయంకాలం అరెస్టు చేస్తారు...శని, ఆదివారాలు కోర్టులకు సెలవులు కాబట్టి. రాష్ట్రంలో ఎవర్ని అరెస్టు చేసినా పార్టీలతో సంబంధం లేకుండా పోరాడి బయటకు తీసుకొచ్చాం. రఘురామకృష్ణ రాజు కేసును నేనే స్వయంగా పర్యవేక్షించాను. అరెస్టు చేసి కస్టడీలో ముసుగు వేసి ఐదుగురు పోలీసులతో కొట్టించారు.' అని అన్నారు.

**భోగీకి నిప్పుపెట్టి అంతమొందించాలని పన్నాగం**

'రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాళ్లతో కాళ్లు కట్టేసి లాఠీలు, రబ్బరు బెల్టుతో కొట్టించారు. హార్ట్ సర్జరీ చేసుకున్నారన్న కనికరం కూడా లేకుండా ఛాతీపై కొట్టారు. సీఎం బెయిల్ రద్దు చేయమంటావా అని తీవ్రంగా బూతులు తిడుతూ కొట్టారు. కస్టడీలో కొట్టిన విషయం కోర్టులో చెప్తే మళ్లీ కస్టడీలోనే చంపేస్తాం అని బెదిరించారు. అయినా మెజిస్ట్రేట్ వద్ద తనను కొట్టినట్లు ధైర్యంగా రఘురామకృష్ణరాజు చెప్పారు. మెడికల్ రిపోర్టులు కూడా తారుమారు చేశారు. కక్ష మళ్లీ అంతటితో ఆగలేదు. నర్సాపురంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఆవిష్కరణకు ప్రధాని వచ్చారు. స్థానిక ఎంపీ కావడంతో రఘురామకృష్ణరాజు కూడా వెళ్లడానికి ప్రయత్నిస్తే భోగీ తగలబెట్టి మట్టుబెట్టాలని చూశారు. ఐదేళ్ల పాటు సొంత నియోజకవర్గానికి రాలేకపోయారు. దీంతో రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు జరిగిన పరిణామాలు వివరించి ఆదరణ పొందారు.

అందుకే ట్రిపుల్ ఆర్ సినిమా మాదిరి ఈయన కూడా రఘురామకృష్ణరాజు కూడా సంచలనం అయ్యారు. దేశంలో ఇలాంటి ఘటన ఎక్కడైనా జరిగిందా అని అధ్యయనం చేశాను. నేను జైల్లో ఉన్నప్పుడు నా రూములో సీసీ కెమెరాలు పెట్టి నా కదలికలు చూడాలని చూశారు. రఘురామకృష్ణరాజును కూడా కొట్టి సీసీ కెమెరాల్లో చూసి రాక్షసానందం పొందారు. ఈ విషయం మొదట నమ్మలేదు...కానీ నా అరెస్టు సమయంలో గదిలో సీసీ పెట్టి చూడాలని ప్రయత్నించారని తెలిసినప్పుడు నా అభిప్రాయం నిజమైంది.

**ఒక్క రోజు కూడా సభలో బూతుల్లేకుండా లేదు**

'గతంలో ఇలాంటి ఘటనలు కొలింబియాలో 1980 నుండి 1985 మధ్య ఎస్కోబార్ చేశాడు. కొలంబియాలో అత్యంత ధనికుడు, దుర్మార్గుడిగా ప్రాబ్లో ఎస్కోబార్ ఉన్నారు. ప్రపంచమంతా కొకైన్ సరఫరా చేసి ప్రపంచంలోనే డ్రగ్ స్మగ్లర్ గా మారాడు. గత పాలకులు కూడా రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ను తెచ్చి పెట్టారు. ఒక్క రోజు కూడా గంజాయి నివారణపై మాట్లాడలేదు. యువత పాడయ్యారు...రాష్ట్రంలో నేరాలు ఘోరాలు జరిగాయి. ఎస్కోబార్ 1985లో న్యాయస్థానంపై గెరిల్లా యుద్ధం చేసి 11 మంది న్యాయమూర్తులను చంపారు. ప్రజాస్వామ్యంలో కోర్టులు ఉండటం వల్ల రఘురామకృష్ణ రాజు ప్రాణాలతో బయటపడగలిగారు. ఎస్కోబార్ కు రాష్ట్రంలోని గత పాలకుడికి తేడాలేదు. రాష్ట్రంలో ఎవరు గంజాయి అమ్మినా, పండించినా ఉక్కుపాదంతో అణచివేస్తాం. ప్రజాప్రతినిధులు చట్టసభకు వచ్చి ప్రజల సమస్యలపై పోరాడాలి. నేను ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు చేశాను...ప్రతిపక్ష నేతగా సభలో కూర్చున్నాను. గత ఐదేళ్లు ఒక్క రోజు కూడా అసెంబ్లీ సజావుగా సాగడంగానీ, బూతుల్లేకుండా ఉండటంగానీ జరగలేదు. నాకు కూడా ఈ సభలో అవమానాలు జరిగాయి. కౌరవ సభలో ఉండలేను, ప్రజాక్షేత్రంలో గెలిచి గౌరవ సభగా మార్చాకే వస్తానని శపథం చేశాను.' అని చంద్రబాబు గుర్తు చేశారు.

**ప్రతిపక్ష హోదా ప్రజలు ఇస్తే వచ్చేది...నాయకులు ఇస్తే వచ్చేది కాదు**

'రఘురామకృష్ణరాజు...సభాపతి కుర్చీ గౌరవాన్ని కాపాడి, మీ గౌరవాన్ని కూడా కాపాడుకోవాలి. ఇక్కడ చాలా మంది గత ప్రభుత్వ బాధితులు ఉన్నారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు 7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు...ఆయనపై రేప్ కేస్ పెట్టారు. అన్యాయంగా రేప్ కేస్ పెట్టిన అయ్యన్నపాత్రుడుని ప్రజాస్వామ్యం స్పీకర్ చేసింది. చంపేయాలనుకున్న రఘురామకృష్ణ రాజును డిప్యూటీ స్పీకర్ చేసింది.

అహంకారంతో విర్రవీగిన వారికి ప్రజలు కాల్చి వాత పెట్టారు. వైనాట్ 175 అంటే ప్రజలు 11 సీట్లు ఇచ్చారు. నా ప్రతిపక్ష హోదా తీస్తానని ఇదే సభలో మాట్లాడారు...కానీ ప్రజలు వాళ్లకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇస్తే వస్తుంది...నాయకులు ఇచ్చేది కాదు. ప్రజలు ఓట్లేసినప్పుడు 10 శాతం సీట్లు వస్తే ప్రతిపక్ష హోదా వస్తుంది. లేని ప్రతిపక్ష హోదా కావాలి...లేదంటే సభకు రాను అని చెప్పడం నేను ఎప్పుడూ చూడలేదు. ఒక వ్యక్తి ఆలోచనా విధానం, డిక్టేట్ చేయడం, శాసించడం ప్రజాస్వామ్యంలో ఉండకూడదు. ప్రజాస్వామ్యాన్ని మనం గౌరవించుకోవాలి. ప్రజలు చైతన్యంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. ఇది ప్రజా ప్రభుత్వం...జవాబు దారీ ప్రభుత్వం. తొలి రోజు నుండి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సాగిస్తున్నాం. 150 రోజుల్లో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. 2019-24 వరకు ఒక్క రోజు కూడా సభ సజావుగా సాగలేదు. విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టడానికి మనం బాధ్యతగా నిర్ణయాలు తీసుకోవాలి...దానికి సభ వేదిక కావాలి. పబ్లిక్ పాలసీలు రూకల్పన చేసి అమలు చేస్తే చరిత్ర తిరగరాస్తాం. 2024-29 మధ్య జరిగే ఈ సభ స్వర్ణాంధ్ర ప్రదేశ్ ను సాధించడానికి దోహద పడుతుంది. మిమ్మల్ని(రఘురామకృష్ణరాజును) రాష్ట్రానికి రానివ్వని వారు...మీ ముందు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి వచ్చింది. ఇదే దేవుడు రాసిన స్క్రిప్ట్...ప్రజాస్వామ్య గొప్పతనం. భగవంతుడు నాడు చిన్నచూపు చూసి ఉంటే నేడు మిమ్మల్ని ఇక్కడ చూసేవాళ్లం కాదు. ధైర్యంగా నిలబడ్డారు కాబట్టే ఇక్కడిదాకా వచ్చారు. బయపడిన రోజే ఎవరి పని అయినా అయిపోతుంది. ధైర్యంగా నిలబడితేనే విజయం లభిస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవికి రాఘురామ రాజు వన్నె తేవాలని, సభను సమున్నతంగా నడపాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆకాంక్షించారు.

# కోట్లరూపాయల బకాయిలు ..కొత్తవారికి సభ్యత్వం లేదు..

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి రాష్ట్రంలో అతిపెద్ద యూనియన్ గా అవతరించి తమకు అడ్డు అదుపు లేదని అనేక రకాలుగా ప్రయోజనం పొందడమే కాకుండా అసలైన అజెండాను వదిలి రాజకీయ పార్టీలు జెండాలు భుజాన వేసుకుని అసలైన పార్టీ కార్యకర్తలకంటే అధ్వాన్నంగా దిగజారిపోయి తాము మాత్రం ఆయా పార్టీల అండదండలతో అత్యున్నత పదవులు పొందారు.పోనీ పదవులు పొందిన వారు కనీసం పదిశాతం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏదయినా చేసారా అంటే అది అమాత్య అని అనిగిమ నిగి ఉన్నవారికి చేసినట్లు తెలుస్తోంది. ఇలా జరుగుతున్న నేపద్యంలో రాష్ట్ర విభజన జరగడం తెలుగు రాష్ట్రాలు విడిపోయాయి. తెలంగాణ వారు తన్ని తరినివేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అన్ని యూనియన్ లు రాష్ట్ర విభజన తరువాత ప్రత్యేకంగా యూనియన్ లు ఏర్పాటు చేసుకొని తమ సమస్యలను పరిస్కారం కొరకు పోరాటాలు చేస్తుంటే ఒక్క అతిపెద్ద యూనియన్ తాము తలుచుకుంటే ఈ దేశ గతిని కూడా మార్చగలం అని డెహ్రాడూన్ ఊటీ లూటీ కోటి ఇలా అనేక రాష్ట్రాలలో తమ ఆరాటం చూపిస్తున్న అత్యున్నత మేధావులు అసలైన రాష్ట్రంలో అడ్రస్ కూడా లేకుండా ఆర్భాటాలు ప్రదర్శిస్తుంటే అంతా అవాక్కవుతున్నారు. అడ్రస్ లేని వారే అత్యున్నత మైన స్థాయిలో ఉండాల్సిన జర్నలిస్టుల ను అతినీచంగా దిగజారి పోయి అందరికి వర్తింపచేయాల్సిన అన్నీ కుడా అతికొద్ది మందికి మాత్రమే అన్నట్లు చేస్తూ అత్యంత దారుణంగా ప్రవర్తిస్తుంటే పాత్రికేయ లోకం ఇంత నీచమైన స్థాయికి చేరుకొందా అంటూ పలువురు ప్రముఖులు అసహ్యించుకుంటున్నారు. అయినా లెక్క చేయని వారి లెక్క చూడాలని చూస్తే ఆనాటి నుండి ఈ నాటివరకు కేవలము అక్షరాల కొన్ని కోట్లు మాత్రమే బకాయిలు ఉన్నట్లు ఆఖరికి ఆడంబరాలు చూపుకునే ఆ యూనియన్ పేరు గోడలమీద వేసుకుని ఆర్భాటం చేసే ఆ బీల్డింగ్ అద్దె నీరు ఇతర బకాయిలు అక్షరాల రెండుకోట్లు మాత్రమే బకాయిలు పడ్డారని చూసి సంభ్రమాచ్చార్యానికి గురవుతున్నారు. ఇన్ని రకాల విమర్శలు వెల్లువెత్తుతున్న ఇంకా తమ ఆర్భాటాలు ఏమాత్రం తగ్గకుండా తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం లో ఎంతోమంది జర్నలిస్టులను అయోమయానికి గురిచేస్తుంటే విజ్ఞులైన వారు ఇదేమిటిరా అయ్యా అంటూ అవాక్కవతున్నారు. మరి ఇలాంటి పరిస్థితి ఎప్పుడు మారుతుంది ఇంకెన్నాళ్లీ ఈ దురాఘాతాలు చూడాలని పలువురు జర్నలిస్టులు ఎదురు చూస్తున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో..

## మరాఠా ఎన్నిక ప్రచారంలో తెలుగు 'ఆంధీ'

మొదటిపేజీ తరువాయి

ఇటు, ఏపీతో పాటు దేశవ్యాప్తంగా ఎన్డీఏ విజయదుందుభి మోగించడం, ఏపీలో కూటమి తరపున గెలుపొందిన ఎంపీలు మోదీ సర్కార్ ఏర్పాటులో కీలకం కావడంతో పవన్ కళ్యాణ్ గారి ప్రాధాన్యత పెరిగింది. ఈ క్రమంలోనే పవన్ ని 'ఆంధీ'(తుఫాన్) తో పోల్చుతూ ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ క్రమంలోనే ఈ తుఫానును మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉపయోగించుకోవాలని ప్రధాని మోదీ భావించారు.తెలుగు ప్రజల ఆదరణ నేపథ్యంలో.. :మహారాష్ట్రలోని తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ ఈ నెల 16, 17 తేదీల్లో బీజేపీ తరపున ప్రచారం చేయనున్నారు. ఇందుకోసం బీజేపీ సీనియర్ నేతలు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. మొన్నామధ్య జరిగిన తమిళనాడు ఎన్నికలలోనూ పవన్ కళ్యాణ్ బీజేపీ తరఫున ప్రచారం చేశారు. పవన్ కళ్యాణ్ కి ఉన్న సినీ గ్లామర్ తో పాటు సనాతన ధర్మం కోసం పవన్ చేస్తోన్న పోరాటం వంటి విషయాల నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో ఆయన కీలకంగా మారబోతున్నారని జాతీయస్థాయిలో విశ్లేషకుల చర్చ గమనార్హం.

## పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టడమే మా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

పోలవరం నియోజకవర్గం పరిధిలోని ప్రతి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలను ప్రథమ స్థానంలో నిలిపేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ సూచించారు. పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీ కోరారు. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుపడిందని, ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టినట్లు ఎంపీ తెలిపారు. పోలవరం నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న కొందరు అధికారులు తమ పనితీరుని మార్చుకోవాలని ఎంపీ సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, అధికారులు ప్రజలకు బాధ్యతగా ఉంటూ పనిచేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిబ్రవరి 8 నుంచి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో మండలాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తానని ఎంపీ పేర్కొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి పనిచేయని అధికారుల విషయంలో ఉపేక్షించేది లేదని ఎంపీ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి తీసుకువెళ్లి పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త ఒరవడి తీసుకువచ్చామని, నియోజకవర్గాల పర్యటన సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని తమ కార్యాలయంలో ఆన్లైన్ చేస్తున్నామని, సమస్యల పరిష్కారానికి సంబంధించిన పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు అర్జీదారులకు తెలియజేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు మంత్రి నారాయణ సూచనలు

ఇంటర్ తరగతుల నిర్వహణ ఎలా ఉండాలి, విద్యార్థులను ఎలా చదివించాలి, సబ్జెక్టుల వారీగా తీసుకోవలసిన ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేసిన మంత్రి నారాయణ

ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృతికా శుక్లా వినతి మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులకు వర్క్ షాప్ లో పాల్గొని సూచనలు చేసిన మంత్రి

ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా నారాయణ గ్రూప్ నుంచి సహకారం అందిస్తామని వెల్లడి

కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ర్యాంకులు సాధించేలా అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేసిన మంత్రి నారాయణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు నారాయణ విద్యాసంస్థలు నుంచి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా నారాయణ గ్రూప్ నుంచి అందిస్తామని అన్నారు...ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృతికా శుక్లా వినతి మేరకు మంత్రి నారాయణ ఈ నిర్ణయం తీసుకున్నారు.విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీలోని ఆడిటోరియంలో ఇంటర్ బోర్డు నిర్వహించిన వర్క్ షాప్ లో మంత్రి నారాయణ పాల్గొని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృతికా శుక్లాతో పాటు రీజినల్ జాయింట్ డైరెక్టర్లు,ఆర్ ఐవోలు,జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు,ఐదు రీజినల్ సెంటర్లలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను ఎలా చదివించాలి...ర్యాంకుల సాధనకు ప్రణాళికలు ఎలా ఉండాలి..పోటీ పరీక్షలను తట్టుకునేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను ఎలా పెంపొందించాలనే అంశాలపై మంత్రి నారాయణ అధ్యాపకులకు సూచనలు చేశారు.గతేడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్ధులు సాధించిన మార్కులను అడిగి తెలుసుకున్న మంత్రి నారాయణ...మార్కులు తగ్గడానికి గల కారణాలేంటని ఆరా తీసారు..పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని...దానికి తగ్గట్లుగానే విద్యార్థులకు అవసరమైన విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు.విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు.ఈ ఏడాది ఈఏపీసెట్ రాసే విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల నుంచి కోచింగ్ మెటీరియల్ అందిస్తానని చెప్పారు...స్వతహాగా లెక్కల అధ్యాపకుడు అయిన మంత్రి నారాయణ...విద్యార్థులకు లెక్కలు ఎలా బోధించాలనే దానిపై వర్క్ షాప్ కు హాజరైన అధ్యాపకులకు ఉదాహరణలతో వివరించారు..

## కర్మ ఎంత బలంగా ఉంటుందో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం - పవన్ కల్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించారు. రఘురామను చైర్ లో కూర్చోబెట్టిన అనంతరం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ప్రసంగించారు. కర్మ ఎంత బలంగా ఉంటుందో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం అన్నారు. నరసాపురం లోక్ సభ నియోజకవర్గంలో మిమ్మల్ని అడుగుపెట్టనివ్వబోమని సవాల్ చేసిన వారు ఇవాళ మీ ముందు అసెంబ్లీలో అడుగుపెట్టలేకపోయారు... కర్మ అంటే ఇదే... రఘురామ డిప్యూటీ స్పీకర్ పదవికి ఎన్నిక కాగా, రఘురామ ముందుకు వారు రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయి... ఇది దేవుడు రాసిన స్క్రిప్టు... ఇది ప్రజాస్వామ్యం గొప్ప దనం అని పవన్ వివరించారు. "గత ప్రభుత్వంలో మనమందరం ఏదో ఒక రకంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాం... గత ప్రభుత్వ హయాంలో రాజకీయాలు కలుషితం అయ్యాయి... ఎన్ని కష్టాలు ఎదురైనా మీ పోరాట పటిమ అభినందనీయం... ఉండి అసెంబ్లీ స్థానం నుంచి 56 వేలకు పైగా మెజారిటీతో మీరు అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ అయ్యారు. ఆ పదవికి వన్నె తెచ్చి, సభను గౌరవ సభగా ఉన్నత స్థానానికి చేర్చుతారని ఆశిస్తున్నాను. క్రిమినల్ మైండ్ సెట్ తో ఉన్న వాళ్లను రాజకీయాల్లోకి రానివ్వకూడదు. నేర మనస్తత్వం ఉన్నవాళ్లు వ్యవస్థలను గౌరవించరు, రాజ్యాంగ విధానాలను గౌరవించరు. గతంలో రఘురామకృష్ణరాజును ఎలా బాధించారో చూశాం. అంతకుముందు, సుప్రీంకోర్టు జడ్జిలను కూడా వదల్లేదు. ఓ మోస్తరు కార్యకర్తలను కూడా వదల్లేదు. ప్రతిపక్షంలో ఎవరినీ వదల్లేదు. స్వయంగా వారి పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికైన రఘురామను ఇబ్బందిపెట్టారు. విధానాల పరంగా విభేదించినందుకు శారీరకంగా, మానసికంగా వేధించారు. ఎంపీని అరెస్ట్ చేస్తారు, ఇబ్బంది పెడతారు అని అనుకున్నాం కానీ... నాడు రఘురామపై థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించడం, బెదిరించడం దారుణం. ఆ రోజున రఘురామ పరిస్థితిపై చంద్రబాబు వెంటనే స్పందించారు, ఏం జరుగుతుందోనని నాక్కూడా భయం వేసింది. ఆయన పరిస్థితి పట్ల చాలా ఆవేదన కలిగింది. క్రిమినల్స్ రాజ్యమేలితే ఎలా ఉంటుందో ఆ రోజున నాకు అర్థమైంది. ఓటు చీలనివ్వకూడదని నేను తీసుకున్న నిర్ణయం సరైనదేనని... ఇవాళ మిమ్మల్ని డిప్యూటీ స్పీకర్ పదవిలో చూశాక అర్థమైంది. మిమ్మల్ని ఈ పదవిలో చూస్తుంటే నాకెంతో సంతోషంగా ఉంది" అంటూ రఘురామను ఉద్దేశించి పవన్ వ్యాఖ్యానించారు.

## శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు..

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గత వైసీపీ పాలనలో చంద్రబాబు ప్రతిరోజూ అసెంబ్లీకి వచ్చారని, నా తల్లిని అవమానించిన తర్వాతే బాయ్ కాట్ చేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. వైసీపీ దుష్ప్రచారం చేస్తోందంటూ ఆయన ఇవాళ శాసనమండలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, వైసీపీ ప్రచారం పట్ల బదులిచ్చారు. "చంద్రబాబు సభ నుంచి పారిపోయారని వైసీపీ సభ్యులు మాట్లాడుతున్నారు. చంద్రబాబు గారు హౌస్ కు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అది గుర్తుపెట్టుకోండి మీరు. ఈ సభ గౌరవ సభగా మారిన తర్వాతే మళ్లీ వస్తా అన్నారు.

నా తల్లిని అవమానించిన విషయం మీకు గుర్తులేదా? ఈ రోజు కావాలని సోషల్ మీడియాలో పోస్టులు కూడా అదే విధంగా పెడుతున్నారు. నా తల్లిని అవమానించలేదని మీరు ఏవిధంగా మాట్లాడతారు? మీరున్నారా హౌస్ లో? షర్మిల గారిని అవమానిస్తారు, విజయలక్ష్మి గారిని అవమానిస్తారు, నా తల్లిని అవమానిస్తారు! ఇవన్నీ గుర్తులేవా మీకు? నేను కూడా మీలాగే మాట్లాడగలను... కానీ, ఏనాడూ మేం మాట్లాడలేదు. జగన్ రెడ్డి కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు. మా సభ్యులు కూడా ఏనాడూ మాట్లాడలేదు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానిస్తే చూస్తూ కూర్చోమంటారా? 2022 వరకు చంద్రబాబు ప్రతి రోజూ హౌస్ కు వచ్చారు.

ప్రతి రోజూ హౌస్ లో నిలబడ్డారు. సింగిల్ గా నిలబడ్డారు సింహంలా. గుర్తుపెట్టుకోండి, పోరాడారు. నా తల్లిని అవమానించారు గనుకనే బాధ తట్టుకోలేక సభను బాయ్ కాట్ చేసి బయటకు వెళ్లారు. సభలో మా ఎమ్మెల్యేలు ఉన్నారు. అదీ మా చిత్తశుద్ధి! మరి, ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని అడుగుతున్నా. జగన్ రెడ్డి కాకుండా 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎవరిని అవమానించినా ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సమర్థించడం లేదని బొత్స అంటున్నారు. ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి టికెట్లు ఇచ్చారు కదా. అది సమర్థించడం కాదా? వైసీపీ మండలిపక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్ర ప్రజలు ఆనాడు చూశారు. అన్నీ రికార్డెడ్ గా ఉన్నాయి. బొత్స ఎందుకు సమర్థిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు" అంటూ నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

శుక్రవారం నవంబర్, 15, 2024
Friday, November 15, 2024

ప్రజాభూమి

# బాల బాలికలు దేశం గుర్తించే వ్యక్తిగా ఎదగాలి

## ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్ర శేఖర్

ప్రజా భూమి బ్రహ్మంగారి మఠం:



బాల బాలికలు విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని నిర్ణయించుకొని దేశం గుర్తించే వ్యక్తిగా ఎదగాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ తెలిపారు కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ యస్.కె వల్లి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం(యన్.యస్.యస్) ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకల సందర్భంగా ముందుగా దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు జవహర్ లాల్ నెహ్రూ అని ఆయనకు పిల్లలంటే ఎంతో ప్రీతికరమని అందుకనే వారి జయంతిని బాలల దినోత్సవంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించడం జరుగుతుందని అలాంటి మహనీయులను స్మరించుకుంటూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఒక లక్ష సాధనకు వారు నడుం బిగించి కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వప్న,అధ్యాపకులు శారద,బాల సుబ్బయ్య,జగన్,తులసి,సందీప్,కుమారి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు

ప్రజా భూమి బ్రహ్మంగారి మఠం:



ఎస్సీ వర్గీకరణ అమలుపై సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల జిల్లాల్లో ఎస్సీ వర్గీయల్లో ఆనందోత్సవాహం నెలకొన్న విషయం తెలిసినదే ఈ సందర్భంగా వర్గీకరణ ఆద్యుడు,అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ వారి వర్గ వారసులు ఘనంగా సత్కరించుకునే కార్యక్రమంలో భాగంగా నవంబర్ 17న మందకృష్ణ మాదిగ కడప జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న శుభ సందర్భంగా మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకుని వారిని ఘనంగా సత్కరించుకొని ఈ కార్యక్రమం ద్వారా మాదిగల ఐక్యతను,బలాన్ని చాటుకునే విధంగా కడపలో ఏర్పాటుచేసే సభను విజయవంతం చేయాలని బ్రహ్మంగారిమఠంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం ఐదు రోడ్ల కూడలిలో విడుదల చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నవంబర్ 17వ తేదీన కడప నగరంలో జరగబోవు మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు ఈ సందర్భంగా కార్యక్రమ ప్రచార రథాన్ని జండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు సంజీవ మాదిగ,చంద్రాయుడు మాదిగ,చెన్నయ్య మాదిగ,జిల్లా నాయకులు నారాయణ మాదిగ,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మాదిగ,ఎం.ఎస్.పి మండల అధ్యక్షుడు సుభాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# జగ్గంపేట భాష్యం స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి జగ్గంపేట



జగ్గంపేట రావులమ్మ నగర్లో గల భాష్యం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మొదటగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ బాలల దినోత్సవ యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు. పిల్లలంటే జవహర్లాల్ నెహ్రూ కి ఎంతో ప్రేమని అందుకే పిల్లలంతా ఆయనను చాచా అని ముద్దుగా పిలిచేవారు అన్నారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. చిన్నారుల ఆటపాటలు,నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజులు విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, వైస్ ప్రిన్సిపాల్ బాలాజీ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంధులను డోనర్స్ ఆదుకోండి

## అవ్వలక్ష్మి సౌజన్య ఫౌండేషన్ స్థాపించిన నందుకు చాలా ఆనందంగా ఉంది.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురంలో పట్నంలో అంధులకు అపన్న హస్తం అందిస్తున్న సౌజన్య ఫౌండేషన్ ద్వారా అంద మహిళలకు, బాల బాలికలకు ఉచిత విద్య, వసతి బోజన సదుపాయాలు కల్పిస్తూ ఎంతో మంది అందులకు అండగా నిలుస్తున్న తమ ఫౌండేషన్ కు దాతలు సహాయ సహకారాలు అందించాలని తద్వారా ఎంతోమంది అంధులకు ఎంతో మేలు చేసిన వారౌతారనీ ఆ సంస్థ పౌడర్ అవ్వ లక్ష్మి కోరారు లక్ష్మీ మాట్లాడుతూ ఒక గడియ గడప లేనటువంటి ఈ సృష్టిలో అనుక్షణం చీకట్లో బతుకుతున్న మా మీ సహా సహకా రాలు అందిస్తారని కోరి ప్రార్థిస్తున్నాం అని ప్రాధేయపడింది లక్ష్మి . కార్యక్రమానికి పురపాలక కౌన్సిలర్ కు సన్మానం కార్యక్రమాలు మరియు అందులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు ,పుర ప్రముఖులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# దుప్పట్లు పంపిణీ చేసిన వివిఎస్ విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి శీతాకాలం కారణంగా చలి తీవ్రత పెరుగుతునడంతో వీవీఎస్ విద్యార్థులు బుధవారం రాత్రి దుప్పట్లను పంపిణీ చేసినట్లు గురువారం తెలిపారు పిఠాపురం,కాకినాడ రోడ్లు ఇరువైపులా నిద్రిస్తున్న పేదలకుఏబీఆర్ ఫౌండేషన్ ద్వారాదుప్పట్లను పంపిణీ చేశారు బాలల దినోత్సవం సందర్భంగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం విద్యార్థులు చేపట్టారని వివిఎస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ అనిశెట్టి కృష్ణారెడ్డి పేర్కొన్నారు రాత్రి సమయాలలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు సేవా దృక్పథంతో ముందుకు వెళ్తున్న విద్యార్థులను గ్రామస్తులు ప్రశంసించారు .

# ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టిన నిర్మాణపనులపై ప్రత్యేక దృష్టి పెట్టండి!

## కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు ఆదేశం.

ప్రజాభూమి, రామచంద్రపురం



జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టిన వివిధ నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తాళ్ళరేవు మండలానికి సంబంధించి చోల్లంగి పేట, డా.బీఆర్.అంబేద్కర్ బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, తాళ్లరేవు సీహెచ్సీ, కాజులూరు మండలం కాజులూరు జిల్లా పరిషత్ హై స్కూల్, గొల్లపాలెం పీహెచ్సీలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ తాళ్ళరేవు మండలంలోని చోల్లంగిపేట డా.బీఆర్.అంబేద్కర్ బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల మైదానం, కాంపౌండ్ వాల్ లను ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఇతర అధికారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనాల మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్, పాఠశాల మైదానం అభివృద్ధి పనులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా ఆదేశించారు. అనంతరం తాళ్లరేవు మండలం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రిలోని మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, అవుట్ పేషెంట్ వివరాలు, వార్డుల్లో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి ఆస్పత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు వివరాలను ఆరా తీశారు. ఆసుపత్రిలోని మరుగుదొడ్లు, వార్డులు పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా తాళ్ళరేవు సీహెచ్సీకి సంబంధించి ఆపరేషన్ థియేటర్, ఎలక్ట్రిఫికేషన్, ఆక్సిజన్ పైపులైన్ల పనులు వెంటనే పూర్తి చేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వైద్యాధికారులను ఆదేశించారు.

అనంతరం కాజులూరు మండలం కాజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో నాడు- నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన అదనపు తరగతి గదులు, వంట శాల ఇతర నిర్మాణ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం గొల్లపాలెం పీహెచ్సీను సందర్శించి అక్కడ వార్డులను పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, వసతుల వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టిన వివిధ నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వివిధ దశల్లో ఉన్న నిర్మాణ పనులు నూరు శాతం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డా.ఎన్.స్వపన్న, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ వెంకట రమణ రాజు, కాజులూరు మండలాల ఎంపీడీవో జె.రాంబాబు, గొల్లపాలెం పిహెచ్ డాక్టర్లు సౌజన్య, శ్రేయ, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తహసీల్దార్కార్యాలయం ముందు సీపీఎం ధర్నా

ప్రజాభూమి, వి.ఆర్.పురం





రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రం రేఖపల్లిలోని స్తానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్తానిక పార్టీ కార్యాలయం నుండి యం అర్ ఓ కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. స్మార్ట్ మీటర్లు విధానం రద్దు చేసి విద్యుత్ భారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, నిత్యవసర ధరలు తగ్గించాలని, 2022 వరదల ప్రామాణికంగా ప్రాజెక్టు ముంపు గ్రామాలను గుర్తించి నిర్వాసితులు అందరికీ ప్యాకేజి పునరావాసం ఇవ్వాలని, భూనష్ట పరిహారం చెల్లించాలని, ప్రత్యేక ఏజెన్సీ డి ఎస్ సీ నిర్వహించాలని, అన్నవరం వాగు పై తక్షణమే హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు రిలీజ్ చేసి పనులు ప్రారంభించాలని, పెద్దమట్టపల్లి నుండి నర్సింగపేట వరకు బిటి రోడ్డు నిర్మించాలని, టేకులూరు నుండి కుందులూరు వరకు బిటి రోడ్డు నిర్మించాలని, శ్రీరామగిరి నుండి కల్తునూరు వరకు రహదారి నిర్మించాలని, పెండింగ్ తునికాకు బోనస్ ఇవ్వాలని, వలస ఆదివాసీ గ్రామాల వారికి కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని, మారుమూల గ్రామాల రహదారులు మరమ్మత్తులు చేయాలని తదితర డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ సీనియర్ అసిస్టెంట్. రవ్వ రామయ్యా కు నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులూ పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి సోయం చినబాబు, పంకు సత్తిబాబు , వడ్డాది రమేశ్ , కుంజా నాగిరెడ్డి, పోడియం శ్రీరామమూర్తి, కారం సుందరయ్య , సోడి మల్లయ్య, కాంతారావు, కమ్మ చిచ్చు సత్తిబాబు, సీహెచ్చ్ సుబ్బారావు, ఎంపిపి కారం లక్ష్మి, సర్పంచ్ వెట్టి లక్ష్మి, వేటగాని సూరి, నాగరాజు, రమేష్ ం పాల్గొన్నారు.

# జ్యోతుల ఫౌండేషన్ ద్వారా నూతన వధూవరులకు పెళ్ళికానుక

## జెడ్ రాగంపేట తెదేపా నాయకులు అందజేసిన పెళ్ళికానుక



ప్రజా భూమి గండేపల్లి

గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన తెదేపా నాయకులు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుకను బుధవారం అందజేశారు. జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన సంస్థాన ప్రసాద్ కుమార్తె సంస్థాన శాంత కుమారి, ములపర్తి నాగమణి కుమార్తె భవానీ లకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు చొప్పున గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు, కందుల కొండయ్య చౌదరి, ఉండవల్లి ప్రసాద్, బొడ్డు రామ్మూర్తి బిక్కిన సాయిబాబు, బొడ్డు రాంబాబు చేతుల మీదుగా ఈ నగదును అందజేశారు. ఈ సందర్భంగా కందులు చిట్టిబాబు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఈ పెళ్లి కానుక ఎంతోమంది పేదవారికి ఎనలేని ఆనందాన్ని కలిగిస్తుందని తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడ%శీ% మంచి మనసున్న మన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కే సాధ్యమని ఈ సందర్భంగా చిట్టిబాబు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ విజయ గణపతి అయ్యప్ప సుబ్రహ్మణ్యేశ్వర స్వామిల విగ్రహా ప్రతిష్ట

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చింతా ప్రసాద్ శర్మ , పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మణికంఠ దాసు బ్రహ్మర్షి ఆమంచి ఆంజనేయ గురుస్వామి స్వామివార్ల ప్రతిష్ట కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి కాకినాడ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు లు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. విఘ్నేశ్వర పూజ హెూమములు, కళాన్యాసం, గోదర్శనం, మహా పూర్ణాహుతి, బలిహారణ జరిపించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహన్ రావు, కందుల చిట్టిబాబు, మారిశెట్టి భద్రం,జాస్తి వసంత్, మేడిబోయిన శ్రీను, బొండా శ్రీనుబాబు, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.





# ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు !





ప్రజాభూమి, రామచంద్రపురం.

చాచానెహ్రూ జయంతి పురస్కరించుకొని గురువారం ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయన్ జి. వి. రావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని సందేశమిచ్చిన నెహ్రూ బోధనలు చిరస్మరణీయం అన్నారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానిగా నెహ్రూ సేవలు చారిత్రాత్మకం అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు జి. వి. రావు బహుమతులు అందజేసారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


# దేశ ప్రఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేసే వారధులు విద్యార్థులే!





ప్రజాభూమి, రామచంద్రపురం.

నేటి బాలలే రేపటి పౌరులని దేశ ప్రఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేసే రేపటి వారధులు విద్యార్థులైనని లంక విజయ్ పేర్కొన్నారు.రామచంద్రపురం మండలం ద్రాక్షారామం అన్నయ్య పేటలో సెయింట్ మేరీస్ చైతన్య హై స్కూల్ నందు చిల్డ్రన్స్ డే గురువారం ఘనంగా నిర్వహించారు . తొలుత చైర్మన్ లంక మరియమ్మ ప్రారంభ ప్రార్థన చేశారు





అనంతరం నెహ్రూ చిత్రపటానికి స్కూల్ చైర్మన్ లంక చిట్టి బాబు మరియమ్మ కరస్పాండెంట్ లంక విజయ్ పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం లంక విజయ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు తరాలకు మాదిరిగా ఉండే విధంగా విద్యలోనూ సామాజిక ఆలోచనలను విజ్ఞత కలిగి తల్లిదండ్రులకు విధేయులుగా ఉంటూ పాఠశాల విజయానికి ప్రఖ్యాతికి ప్రముఖులుగా ఉండాలని తెలియజేశారు . ఏవో పలివెల శ్యాంబాబు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను సంసిద్ధ పరుస్తూ విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందిస్తూ విద్యలోనూ మరియు సాంఘిక సంస్కృతి సాంస్కృతిక కార్యక్రమాలలో తమ సృజనాత్మకతను పెంపొందిస్తూ విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక సంస్థ సెయింట్ మేరీ చైతన్య హైస్కూల్ అని తెలియజేశారు .అనంతరం పలు అంశాలలో తమ సృజనాత్మకతో చూపించిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికను మరియు మెడల్స్ స్కూల్ చైర్మన్ , కరస్పాండెంట్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో లంక సురేందర్ ,లంకా సుజాత కుమారి ,లంకా రత్న మాధురి ,లంకా బేబీ రాణి ,లంకా భారతి ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం

ప్రజాభూమి, వేలేరుపాడు




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ,ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం వేలేరుపాడు తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ధర్మాల రమేష్, జిల్లా నాయకులు మడివి దుర్గారావు లు మాట్లాడుతూ, ప్రజలపై మోయలేనటు వంటి భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరిచే పని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుచేస్తున్నాయని మండిపడ్డారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెట్రోల్, డీజిల్, రిటైల్ ధరల పెరుగుదలకు అంతే లేదు అని అన్నారు. నిరుద్యోగ సమస్య తీరడం లేదు, పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని హెద్దేవా చేశారు. బడ్జెట్ సమావేశాలల్లో పోలవరం ప్రాజెక్టు నిధులు కొంత మేరకు పర్వాలేదు కానీ, నిర్వాసితుల పరిహారం, పునరావాసం అంశాన్ని ప్రస్తావించకపోవడం అంటే నిర్వాసితులను విస్మరించడమే అని విమర్శించారు.గిరిజనులకి, దళితులకు బడ్జెట్ కేటాయింపులోపూర్తిగా అన్యాయం జరిగిందని, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ అంశాలు చర్చలోకి రాకపోవడం బాధాకరమని అన్నారు. జీవో నెంబర్ త్రీ కు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించాలని, స్మార్ట్ విద్యుత్ మీటర్లు పెట్టొద్దని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మార్వో సత్యనారాయణ గారికి మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కారం వెంకట్రావు, గుమ్మల వెంకట నరసయ్య, కొత్త వెంకటేశ్వర్లు, మాడి ప్రసాద్ రెడ్డి, కరటం ప్రకాష్, కేచ్చేలా వెంకటేశ్వర రెడ్డి, కరటం మల్లేష్, నాగేంద్రబాబు, వీర్రాజు, నాగు, రామ్ కిరణ్, ప్రసాద్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ఊకె రాజులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విజ్ఞాన, సమాచార కేంద్రాలుగా గ్రంథాలయాలు

### - మండల విద్యాశాఖ అధికారి-2 సిహెచ్ నరేంద్ర రాయ్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



గ్రంథాలయాలు సామాజిక విజ్ఞాన, సమాచార కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని బుట్టాయగూడెం మండల విద్యాశాఖ అధికారి-2 సిహెచ్. నరేంద్ర రాయ్ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలు ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేంద్ర రాయ్ బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలను ఉపయోగించుకొని నిరంతరం విజ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. విద్యార్థులు నూతన అంశాలను నేర్చుకోవడంతోపాటు, విద్యావంతులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు సహకరిస్తాయన్నారు. గ్రంథాలయాలలో ఎన్నో విలువైన పుస్తకాలు, డిజిటల్ సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. గ్రంథాలయాధికారిణి ఎస్. రామలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వారోత్సవాలలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖనం, పాటల పోటీలు తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలలో సభ్యత్వం తీసుకుని, తోడ్పడాలని రామలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీసభ్యులు, వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవాన్ని నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల





ప్రజా భూమి, కామవరపుకోట

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు స్వతంత్ర భారత దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపతానికి పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంతో ఆనందంతో హర్షాతిరేకం వెలిబుచ్చారు.వ్యాసరచన, వక్తృత్వం, ఆటలు పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహమతులు అందించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేసారు. కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం.:ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఏలూరు పార్లమెంటు సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ అన్నారు. పోలవరం, బుట్టాయగూడెం మండలాల్లో గురువారం జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మహేష్ కుమార్ పాల్గొన్నారు. బుట్టాయగూడెం మండలంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు తో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యపడుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పోలవరం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలను ప్రథమ స్థానంలో నిలిపేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పోలవరంలో నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకుని, మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు కూడా సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యాంత్రప్రగడ శ్రీనివాసరావు, గద్దె అబ్బులు, మొగపర్తి సోంబాబు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - ప్రిన్సిపాల్ ఎల్.అమల కుమారి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఎల్.అమల కుమారి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం సెయింట్ పీటర్ అండ్ పాల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో విచారణ సహాయ గురువులు పి. హృదయ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ ఎల్.అమల కుమారి మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. .నేటి బాలలే రేపటి పౌరులు అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు కొప్పుల వెంకన్న మాట్లాడుతూ..చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్ర లేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు.వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జాలా యేసురత్నం, పీఈటి మాస్టర్ పి. దుర్గారావు, పి.రమేష్, సిహెచ్ మంగరాజు, బి రామకృష్ణ, పి.సుకన్య, ఎన్. నవ్య, ఏ. దివ్య, కే.హేమలత, సిస్టర్ అశ్విత, సిస్టర్ ప్రేమలత, సిస్టర్ ఫాతిమా, కె అమాని, జి.భూలక్ష్మి, కే సునీత, బి.శిరీష, కే శిరీష రాణి, పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు అండగా నిలిచిన ఎంపీ మహేష్ కుమార్

ప్రజాభూమి,బుటాయగూడెం.



బుట్టాయిగూడెం మండలంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అండగా నిలిచారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. టీడీపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఏలూరుఎంపీ మహేష్ కుమార్ పోలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, పోలవరం నియోజకవర్గం కన్వీనర్, ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులతోపర్యటించారు.ఈ క్రమంలో కొవ్వాడ నుంచి బుట్టాయిగూడెంనకు టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి బుట్టాయిగూడెం వైపు వస్తుండగా మార్గమధ్యలో ఒక ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో కన్నాపురం గ్రామానికి చెందిన సరికొప్పుల గంగరాజు అతని భార్య గాయపడ్డారు. కళ్ళముందే ఈ రోడ్డుప్రమాదం జరగడంతో స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ కారుదిగి, గంగరాజు దంపతులను పరామర్శించారు. ఎంపి ఆదేశాల మేరకు వ్యక్తిగత సిబ్బంది గంగరాజు దంపతులకు సపర్యలు చేశారు. ద్విచక్ర వాహనం ధ్వంసం కావడంతో క్షతగాత్రులకు కొంత ఆర్థికసహాయం అందించిన ఎంపీ మహేష్ కుమార్ వారిని మరో వాహనంలో ఆసుపత్రి తరలించారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు వివరాలు సేకరించాలని ఎంపీ మహేష్ కుమార్ పోలీసులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే తక్షణం స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను అటుగా వెళ్తున్న వాహన చోదకులు ప్రశంసించారు.

# ఏజెన్సీ ప్రాంత భూ వివాదాలను పరిష్కారం చేయాలి


### - రాష్ట్ర వ్యాప్త ప్రజాపోరు ధర్నాలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయింపు..

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

ఏజెన్సీ ప్రాంతంలోని భూ వివాదాలను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా పోరు నిరసన కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు.ధరలు తగ్గించాలని, ఎల్ టి ఆర్ 1/70 చట్టం అమలు చేయాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని,పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీలో ఎల్ టి ఆర్ 1/70 చట్ట ప్రకారం గిరిజనులకు చెందవలచిన భూములు గిరిజనేతరులు అన్యాక్రాంతంగా అనుభవిస్తున్నారని అన్నారు.ఏజెన్సీలో భూ వివాదాలు తలెత్తిన్నప్పుడు రెవిన్యూ అధికారులు ఇరు పక్షాల రికార్డులు టైటిల్ వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేశారు. భూ వివాదాలలో పరిష్కారం చేయాల్చిన రెవిన్యూ అధికారులు చేయవలసిన బాధ్యతగా వ్యవహారించడం లేదన్నారు.తక్షణమే భూ రికార్డుల టైటిల్ వెరిఫికేషన్ చేసేలా ఉన్నత అధికారులు చొరవ చూపాలన్నారు. అటవీ హక్కు చట్టం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీలకు హక్కు పెట్టాలివ్వాలని అన్నారు.ఎఫ్ ఆర్ సి కమిటీల ఆధ్వర్యంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ గ్రామసభలు నిర్వహించి సాగుదార్లకు హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ అన్నారు. అందరికి ఉపాధి చూపకుండా మద్యం అందుబాటులో తీసుకోని వచ్చిందన్నారు. ప్రజలు వ్యతిరేకంచెబుతున్న ప్రజల మధ్య, షాపులు, గ్రామల్లో బెల్ట్ షాపు లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. మధ్యాన్ని నియంత్రిస్తామని చెప్పి విచ్చలవిడిగా అమ్మకాలు జరపడం దుర్మార్గం అన్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతిసేలా ఉన్న జమిలి ఎన్నికలను నిలుపుదల చేయాలన్నారు.ఎన్నికల హామీలు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాలను డిప్యూటీ తహసీల్దార్ పాయం రమేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొడియం నాగమణి, ఉడతా వెంకటేష్, పోలోజు నాగేశ్వరావు, టి వెంకటలక్ష్మి, కారం భాస్కర్, చుండ్రు బుల్లెమ్మ, కొయ్యల శ్రీను, మడకం శ్రీదేవి, పొడియం రాజు, కారం ముత్యాలరావు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# గోవులను హైదరాబాద్ కబేళాకు అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు



ప్రజాభూమి,టి.నరసాపురం.

టి .నరసాపురం సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవేపై గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని అదుపులోకి తీసుకొని గోవులను అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు టి నరసాపురం ఎస్సై జయబాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం నక్కపల్లి నుండి హైదరాబాదు కభేళాకు అక్రమంగా 11 గోవులను అనకాపల్లికి చెందిన మామిడి ధనుష్, యలమంచిలి శివకృష్ణ, కిలాడి అప్పారావులు తరలిస్తుండగా గోవులను బొలెరో వాహనాన్ని అదుపులోకి తీసుకుని గోవులను హనుమాన్ జంక్షన్ గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలియజేశారు.

# అంతర్ రాష్ట్రాల నేరస్తుడు అరెస్టు

## 25 లక్షల రూపాయల సోరీ సొత్తు స్వాధీనం

## జిల్లా ఎస్పీ శివ కిషోర్

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

అంతర్ రాష్ట్రాల పాత నేరస్తుడును అరెస్టు చేసి 25 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం లో చెప్పారు. జంగారెడ్డిగూడెం రవిచంద్ర ఆధ్వర్యంలో, జంగారెడ్డిగూడెం కృష్ణబాబు గారికి రాబడిన సమాచారం మేరకు ఈ రోజున చీకట్ల సతీష్ ఏ పందు, తండ్రి రాజేశ్వరరావు, సం.లు పాత కొండగూడెం గ్రామం కామవరపుకోట మండలం అనే అంతర్ రాష్ట్ర నేరస్తుడును జంగారెడ్డిగూడెం పరిధిలో అక్టోబర్ 28వ తేదీన మోటార్ సైకిల్ దొంగతనం కేసులో అరెస్టు చేసి ఇతని వద్ద నుండి మోటార్ సైకిల్ దొంగతనం కేసులో మోటార్ సైకిల్ పాటు మరియు ఈ నెలలో తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం పరిధి, సాగిపాడు గ్రామంలో జరిగిన ఇంటి రోబరీ కేసులో సుమారు 25 లక్షలు చేసే చోరీ సొత్తు (బంగారం, వెండి వస్తువులు మరియు నగదు) ను స్వాధీనపర్చుకొని కోర్టులో హాజరుపరుస్తు నట్లు ఆయన చెప్పారు.

మొత్తం స్వాధీన సొత్తు విలువ జంగారెడ్డిగూడెం %ూా% మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ( %జతీ.చీశీ.472/2024 ఖ/o 303(2) దీచీూ) బజాజ్ పల్సర్ 150 మోటార్ సైకిల్ %-% విలువ %=o.70,000/- గోపాలపురం ఇంటి రాబరీ కేసులో బంగారం వస్తువులు మొత్తం 381.128 గ్రా (47.1/2 కాసులు)%-%విలువ సుమారు 18 లక్షలు రూపాయలు.వెండి వస్తువులు మొత్తం 4 కేజీల 151 గ్రా - విలువ సుమారు 4 లక్షలు రూపాయలు నగదు %=o.2,46,150/-మొత్తం స్వాధీన రికవరీ మోటార్ సైకిల్ బంగారం, వెండి వస్తువుల, నగదు విలువ మరియు నగదు కలిపి మొత్తం సుమారు విలువ Rs.25,00,000/- ఉంటుందని ఆయన తెలిపారు.

### నేరస్తుడి నేర చరిత్ర

ఇతనిది ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం, పాత కొండగూడెం గ్రామం. ఇతను 10%ష్ట్ర% తరగతి వరకు చదువుకున్నాడు. మద్యం, గంజాయి త్రాగుడు బానిసై అయ్యి చిన్న తనం నుండే తన బావ/తడికలపూడి పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ దకాయిట్ షీట్ హెూల్డర్ అయిన మానుకొండ అనిల్ తో కలిసి 2009లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అశ్వారావుపేట, నల్లజర్ల మండలాలలో రాత్రిపూట ఇంటి దొంగతనం చేయగా మొదటి సారిగా అశ్వారావుపేట పోలీసులు అరెస్ట్ చేసి జువనైల్ హెూంకు పంపినారు. తరువాత ఏలూరు త్రీటౌన్, ఏలేశ్వరం, తడికలపూడి,





చాగల్లు, ద్వారకా తిరుమల, లక్కవరం, సమిశ్రగూడెం, నరసాపురం, కాకినాడ, పాల్వంచ, జంగారెడ్డి గూడెం, హైదరాబాద్, రాజమండ్రి, పెదపాడు, దెందులూరు, కైకలూరు, సింగరాయకొండ, తాడేపల్లిగూడెం, దేవరపల్లి, గన్నవరం, ధర్మాజిగూడెం, చేబ్రోలు, అగిరిపల్లిలలో సుమారు 80 దొంగతనాలు కేసులు చేయగా 35 కేసులలో శిక్షలు కూడా అనుభవించాడు. ఇతను 2013 సం.లో బుట్టాయిగూడెం పరిధిలో కామవరం గ్రామంలో ఒక వ్యక్తిని హత్య చేసి కారును దొంగిలించగా, ఆ కేసులో అరెస్టు అయ్యి జైలుకు వెళ్ళాడు. ఇతని పై 2020 సం.లో పాల్వంచ పోలీసులు పిడియాక్ట్ నమోదు చేసి జైలుకు పంపగా సుమారు 9 నెలలు జైలులో వుండి రిలీజు అయినాడు. ఆ తర్వాత కూడా దొంగతనాలు చేస్తూ ఉండటంతో 2022 వ సం.లో తడికలపూడి పోలీసులు ఇతనిపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపగా సుమారు 11 నెలలు జైలులో వుండి రిలీజు అయ్యి మరలా దొంగతనాలు చేస్తూ, ఈ సం. జులై 19 న గంజాయి అక్రమంగా కలిగి, రవాణా చేస్తుండగా తడికలపూడి పోలీసులు అరెస్టు చేసి జైలు పంపారు. ఇతనికి జైలులో పరిచయం అయిన రాజమండ్రికు చెందిన/ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలో వుంటూ వెల్డింగ్ పనిచేసే అబ్దుల్లాతో కలిసి జంగారెడ్డిగూడెం రాజులకాలనీలో అపార్ట్ మెంట్ వద్ద ఉన్న బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ ను దొంగిలించి దానిపై తిరుగుతూ ఇతని స్నేహితులు అబ్దుల్లా , నక్కా కిషోర్ బాబు లు ముందుగా వేసుకున్న పథకం ప్రకారం గోపాలపురం మండలం, సాగిపాడులో ఒక ఇంట్లో కి ఈ నెల అనగా రెండో తేదీ న రాత్రి సతీష్, అబ్దుల్లా లు కలిసి జర్కిన్, మాస్క్, చేతులకు గ్లౌజ్లు, టోపీలు వేసుకుని వెళ్లి ఆ ఇంటి ఇద్దరు ఆడ మనుషులను ఇనుప రాడ్డులతో తలలపై అనేకసార్లు కొట్టి, అరవకుండా నోరు నొక్కి, ఇద్దరినీ ఇంట్లోకి ఈడ్చుకుని వెళ్లి, బెడ్ షీట్ చింపి, కాళ్ళు, చేతులు కట్టేసి, ఇద్దరినీ కొట్టి బంగారం, వెండి, డబ్బులు మరియు నగదు సుమారు 3 లక్షలు దోచుకుని పారిపోయి నట్లు చెప్పారు. నేరస్తుడిని అరెస్టు చేసిన సిబ్బందికి రివార్డులు, ప్రశంస పత్రాలు అందించినట్లు చెప్పారు.

# తొండంగి మండల తెలుగు యువత అధ్యక్షుడు బంటుపల్లి బర్త్డే సెలబ్రేషన్స్ - అన్వేష్ కు నేతల బెస్ట్ విషెస్

ప్రజా భూమి తుని



తొండంగి మండల తెలుగు యువత అధ్యక్షుడు బంటుపల్లి అన్వేష్ జన్మదిన వేడుకలు తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సవాల మధ్య అట్టహాసంగా జరిగాయి. యువనేత యనమల రాజేష్ ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్వేష్ జన్మదిన వేడుకలు తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత తొండంగి నుంచి కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీతో వచ్చిన అన్వేష్ కు పార్టీ సీనియర్ నాయకులు క్యాంపు కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు అనంతరం కేక్ కటింగ్ జరిగింది. యనమల రాజేష్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. తెలుగుదేశం నాయకులు తెలుగు యువత కార్యకర్తలు బంటుపల్లి అన్వేష్కు బర్తడే విషెస్ చెప్పేం దుకు పోటీపడ్డారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్ ,సిద్దా రాంబాబు సరిపిల్లి బాబూరావు అరిగెల నర్సింహమూర్తి,దూలం మురళి, దామెర పెదబాబు,మాకినీడి సురేష్, మురాలశెట్టిత్రాచు, దూలంచిన సత్యనారాయణ, బుద్దాల సత్య నారాయణ,నాగం పరమేష్,నాగం నాగబాబు,నేమాల కృష్ణ,మల్లిపాము సత్తిబాబు, పెదిరెడ్ల దుర్గాప్రసాద్,ఖండవల్లి గణేష్, సంగిశెట్టి రమేష్,కాపారపు నాని, లోకా రెడ్డి దొర, పుణ్య మంతుల అప్పారావు,ముత్యం ప్రదీప్, కుమార్,బుద్దాల రామకృష్ణ, యనమల నాగు పాల్గొన్నారు

# దుర్గాడ లో పంట పొలాలు పరిశీలించిన శాస్త్రవేత్తలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో ప్రత్తి పంటను పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శర్మ, పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు స్వాతి, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ పంట పొలాలను సందర్శించారు. పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శర్మ మాట్లాడుతూ ప్రత్తి పంటపై పిండి నల్లి (మిల్లీబాగ్) ఉధృతి ఎక్కువగా ఉందని, పంట పొలాలు పక్కన బొప్పాయి, బెండ, జామ తోటలు ఉంటే పిండి నల్లి ఉధృతి ఉంటుందని వారు తెలిపారు.దుర్గాడ గ్రామంలో ఒకటి నుండి రెండు దఫాలు ప్రత్తి తీతలు తీసారని కొంతమంది రైతులు వివరించారు . పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న పంటపైప్రొపినోపాస్ 3 మిల్లీమీటర్లు ఒక లీటర్ నీటికి లేదా ఎసిఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి ఎకరాకు 200 లీటర్లు చెట్టు అంతా తడిచేటట్టు పిచికారి చేయవలెనని సూచించారు.

# భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వ్ (బూత్ స్థాయి ఎన్నికలు) పై అవగాహన సదస్సు

ప్రజాభూమి, ఏలేశ్వరం



ప్రతిపాడు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి ఎన్నికలకు రంగం సిద్ధమైనట్లు కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక షిరిడి నగర్ లో ఉన్న శిరిడినగర్ లో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం సంఘటన పర్వ్(బూత్ స్థాయి ఎన్నికలు)పై అవగాహన సదస్సును రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి మట్ట మంగరాజు అధ్యక్షతన అవగాహన సదస్సును ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా 23 లక్షలు నమోదు చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా జరిగిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో 15 వేల పైచిలుకు పైగా సభ్యత్వాలను ద్వారా నమోదు చేయడం జరిగిందన్నారు.ఇందులో ఒక్క ఏలేశ్వరం మండలంలోని అర్బన్ రూరల్ కలిపి ఎనిమిది వేల పైచిలుకు పైగానే ఆన్లైన్ సభ్యత్వాలను నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రానున్న వారం రోజుల్లో బూత్ స్థాయి ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘటన పర్వ్ (బూత్ స్థాయి ఎన్నికలు) జిల్లా సహాయక కన్వీనర్ కామినేని జయశ్రీ, మండల అధ్యక్షుడు కూరాకుల రాజా, బుక్ ఇంచార్జ్ గొడుగు నల్లబాబు (గరికి నాగు), మండల ప్రధాన కార్యదర్శి బండారు సూరిబాబు, మండల ఉపాధ్యక్షుడు పతివాడ వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లేపల్లి షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద కార్తీకమాసాన్ని పురస్కరించుకొని కార్తీకమాసం రెండవ గురువారం రోజున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ చెరుకూరి ఆనంద కుమార్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి లీలావతి, తనయుడు హర్షవర్ధన్ ఈ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# అలల తాకిడికి బోటు ధ్వంసం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం – యు.కొత్తపల్లి ఉప్పాడ తీరంలో అలలు తాకిడి అధికంగా ఉండడంతో బోటు ధ్వంసమైన సంఘటన చోటు చేసుకుంది స్థానిక మత్స్యకారులు తెలిపిన వివరాలు ప్రకారం బంగాళాఖాతంలో తుఫాను హెచ్చరిక నేపథ్యంలో ఉప్పాడ సముద్ర తీరం అలలు ఉవ్వెత్తిన ఎగిసి పడుతున్నాయి ఈ నేపద్యంలో గురువారం సుబ్బంపేట గ్రామానికి చెందిన బొందు ఇస్సాకు బోటులో వేటకు వెళ్లి ముగించుకొని అమీనాబాద్ మినీ హార్బర్ వద్దకు తిరిగి వస్తున్న సమయంలో అలల తీవ్రతకు మినీ హార్బర్ వద్ద వేసిన రాళ్లును ఢీకొనడంతో బోటు ధ్వంసం అయింది అయితే తీరానికి అతి దగ్గరలో ఉండడంతో బోటులో ఉన్న మత్స్యకారులు సురక్షితంగా బయటికి చేరుకున్నారు అని తెలిపారు బోట్ లో ఉన్న పలు సామాన్లు ధ్వంసం అయ్యాయని పలువురు మత్స్యకారులు తెలిపారు.

# ప్రభుత్వ విప్ గా యనమల దివ్య తునిలో కూటమి నేతలు సంబరాలు

ప్రజా భూమి తుని





ప్రభుత్వ విప్గా యనమల దివ్య నియామకాన్ని తుని ప్రజానీకం ముక్తకంఠంతో స్వాగతించింది.పొలిటికల్ ఎంట్రీతోనే తండ్రికి తగ్గ తనయురాలుగా దివ్యమ్మ మేధా సంపతిని పసిగట్టిన నియోజకవర్గ ప్రజలు సరైన సమయానికి సరైన నాయకురాలుగా ప్రజా దీవెనలు అందుకున్న యనమల దివ్య ప్రభుత్వ విప్ పదవికి ఎంపిక చేయడం సరైన నిర్ణయమని తుని కూటమి నేతలు సర్కార్ పై ప్రశంసల వర్షం కురిపించారు. విప్ పదవికి దివ్య ఎంపికయిన శుభ వేళ తుని కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు తేటగుంట క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు అధ్యక్షతన సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో సెలబ్రేషన్ నిరాడంబరంగా జరిగాయి.కేక్ కట్ చేసి అందరికి పంచారు.యనమల పాలన పునరావృత మైందని. దివ్యమ్మ విజయంతో వరస విజయాలు అప్రతిహతంగా కొనసాగు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,మల్ల గణేష్, దంతులూరి శ్రీనివాసరాజు,గాడి రాజబాబు, చొక్కా అప్పారావు, కొయ్య శ్రీను, రామచంద్ర రాజు,దంతులూరి చిరంజీవి రాజు కొయ్య కేశవ్,కొయ్య సూరిబాబు, అడిగర్ల నర్సింహమూర్తి,అంకంరెడ్డి రమేష్, వెలగా వెంకట కృష్ణారావు, పప్పు నవీన్ బోడపాటి సత్యనారాయణ, దూలం మురళి,బంటుపల్లి అన్వేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అప్పన రమేష్, షేక్ నవాబ్ జానీ,జక్కాన రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు

# పదవుల పందేరంలో పైరవీలు జాన్తా నహీ సిన్సియార్టీయే కొలమానం

## మల్ల గణేష్ కు వరించిన పదవి

ప్రజా భూమి తుని



ఇనుగంటి...మల్ల..జోడి అదుర్స్. ఇనుగంటి టౌన్ టీడీపీ అధ్యక్షుడుగా మల్ల గణేష్ ప్రధాన కార్యదర్శిగా తుని పట్టణంలో బలమైన క్యాడరను చెక్కు చెదరకుండా వారి వెన్ను దన్నుగా నిలిచిన నేతలు.వైకాపా పాలనలో ఎవరెంత కత్తికట్టినా వీరిద్దరూ పార్టీకి రెండు కళ్లుగా నిలిచారు.సార్వత్రిక ఎన్నికల ముందు ఈ ఇద్దరిపైనా గుసగుసలు వినిపించాయి.అవన్నీ పుకార్లే.యనమల రామకృష్ణుడు నాయకత్వంలో పసుపు జెండా భుజానేసుకున్న ఇనుగంటి సత్యనారాయణ,మల్ల గణేష్ ఎప్పుడూ పక్క చూపులు చూడలేదు.ఎన్నికల ముందు చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల్లో పెద్దాయనే మానేతని కుండబద్దలు కొట్టి యనమల దివ్యపై ఓట్ల వర్షం కురిపించారు.అవన్నింటినీ పరిగణలోకి తీసుకున్న పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పదవుల పెంపకంలో విధేయతకు పెద్ద పీట వేస్తున్నారు.ఎవరికి ఏమి చేయాలో మదిలిలో పెట్టుకున్న యనమల అడిగినా అడకపోయినా పిలిచి మరీ పదవులు కట్టబెడుతున్నారు.ఇది యనమల మార్క్ రాజకీయం.అందుచేతనే తొలిసారిగా రాష్ట్ర స్థాయి పదవి మల్ల గణేష్ ను వరించింది. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ గా మల్ల గణేష్ ను యనమల నామినేట్ చేయించారు.అధికారిక ఉత్తర్వులు వచ్చేవరకూ మల్ల గణేష్ కు గాని మిగతా నాయకులకు గాని తెలియకుండా అందరినీ యనమల సర్ప్రైజ్ చేసారు.2022లో తెలుగు దేశం పార్టీ ద్వారా రాజకీయ ఆరంగేట్రం చేసిన మల్ల గణేష్ వార్డుఅధ్యక్షుడిగా కౌన్సిలర్ గా పనిచేసి టౌన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారు.అందరికీ తలలో నాలుకగా మెలిగి ఎవరికి ఏ ఆపద వచ్చినా ధైర్యం నింపి చేతనైనా సాయం చేసే ఆపద్బాంధవుడిగా నిలిచారు.ఇలాంటి నేతకు పదవి వరించడం హర్షణీయమని పార్టీ క్యాడర్ ప్రశంసిస్తున్నారు.టౌన్ టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మల్ల గణేష్ కు వెల్ విషెస్ తెలిపారు ఈకార్యక్రమంలో ఇనుగంటి సత్యనారాయణ, మోతుకూరి కుక్కడపు బాలాజీ,రామచంద్ర రాజు, దంతులూరి శ్రీనివాసరాజు,తదితరులు అభినందించారు

# లైపీయస్ ఫార్మా ముందు కోన ప్రజల ఆందోళన...

## - ఆర్డీవో సంప్రదింపు వారంలో పరిష్కరిస్తామని హామీ

ప్రజా భూమి తుని



తొండంగి మండలంలో లైఫీయస్ ఫార్మా పరిశ్రమ నుంచి వెలువడు తున్న కాలుష్యం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి,తమ ప్రాణాలను పణంగా పెట్టలేమని కోన గ్రామాలు భగ్గుమంటు న్నాయి. తక్షణమే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని లేదని విషతుల్యమైన కర్మాగారాని ఎత్తి వేయాలంటూ ఆ ప్రాంతంలో గల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు పరిశ్రమ యాజమాన్యం కాలుష్య నియంత్రణపై చెబుతున్న కాకమ్మ కట్టుకథలు నమ్మే స్థితిలో లేమని కుండబద్దలు కొడుతున్న ఆ ప్రాంత ప్రజలు ఒకే మాటపై నిలిచి కర్మాగారం ముందు ఆందోళనకు దిగారు.ప్రజల ఆందోళన అట్టుడుగు కుండా పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి హుటాహుటిన పరిశ్రమ వద్దకు చేరుకున్నారు.ప్రజల డిమాండ్లను చాలా ఓపికగా తెలుసుకున్న ఆర్డీవో పరిస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.అన్ని గ్రామాల ప్రజలతో సంప్రదింపులు జరిపి సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని ఆర్డీవో హామీతో ఆందోళన విరమించారు.కాలుష్య రహిత కర్మాగారం నిర్మిస్తే తమకు అభ్యంతరం లేదని,ఇదే సమయంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగ కల్పన,ఉచిత వైద్యం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేసారు.ఈవిషయంలో యాజమాన్యం వెనకడుగు వేస్తే ఎలాంటి ఉద్యమాలకైనా వెనుకాడబోమని కోన గ్రామాలు హెచ్చరించాయి.

# పెద్దనాపల్లిలో ఘనంగా శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం





ప్రజా భూమి,ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో సర్వాంగ సుందరంగా పునర్నిర్మానించిన గ్రామదేవత శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం పురోహితులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ,శాంతి హోమం మొదలగు కార్యక్రమాలతో అర్చకుల వేదమంత్రాలతో,సన్నాయి వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సుమారు 8 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్,ఎంపీటీసీ 1 బుద్ధ సత్యవతి ఈశ్వరరావు,బుద్ధ నాగభూషణరావు,బుద్ధ సన్యాసి బాబు,బుద్ధ కృష్ణ బాబు,కెనరా బ్యాంకు మేనేజర్ పెదకంశెట్టి గోవిందరావు ఆహ్వానం వరకు వివిధ జిల్లాల నుండి నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్, బుద్ధ కృష్ణబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహాయ సహకారాలతో పాటు గ్రామాల్లో ఉన్న అన్ని దేవాలయాల కమిటీలు,చిన్ననాటి స్నేహితుల సహకారంతో,మరీ ముఖ్యంగా గ్రామ ఆడపడుచుల సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు వారు తెలిపారు.ఆలయ శిల్పి ఆడారి వీరబాబుని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర గౌరీ సంఘ సభ్యులు బుద్ధ శివాజీతో పాటు కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి,జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకటరావు,శిలపరశెట్టి వెంకన్నబాబు,నల్లమిల్లి కృష్ణ బాబు,వేగి వీర ప్రభాకర్,పెంటకోట మూర్తి,దాడి చిన్న బుజ్జి,పెంటకోట శ్రీరాములు,చదరం చంటిబాబు,కాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్త మారెళ్ళ నానికి అండగా ముదునూరి మురళీ కృష్ణంరాజు

## నాని పక్షవాతానికి గురి కావడంతో 5 వేలు ఆర్థిక సహాయం



ప్రజా భూమి, ప్రత్తిపాడు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఇటీవల పక్షవాతం వచ్చి విశ్రాంతి తీసికొంటున్న వైసీపీ కార్యకర్త మారెళ్ల నానిని నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామ రాజు, ఎంపీటీసీ-1 జువ్వల బాబులు,మాజీ ఎంపీటీసీ కోలా తాతబాబు, వైసిపి నాయకులు యాళ్ల యేసు,ముడదా యేసు,జువ్వల ముసలయ్య ,జువ్వల దొరబాబు,వార్డ్ మెంబర్ కుప్పిన శ్రీను,బొల్లు సత్తాలు,బొల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవం



ప్రజా భూమి,ఏలేశ్వరం

ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఏలేశ్వరం వారి ఆధ్వర్యంలో భారత దేశపు తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని అనగా బాలల దినోత్సవాన్ని పరిష్కరించుకొని ఏలేశ్వరం డిగ్రీ కాలేజ్ నందు ఈరోజు 25 మొక్కలు నాటడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయ బాబు కాలేజ్ ప్రిన్సిపల్ సునీత మేడం వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు గారు సంఘ కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు సత్యనారాయణ రౌతు సహదేవుడు చలంచర్ల నాగేశ్వరరావు ౹ నిత్యానందం గారు ఓర నాని వేల్పుల సూరిబాబు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని చేసి ఉన్నారు

# ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలలో ఘనంగా బాలల దినోత్సవం

ప్రజా భూమి, ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ప్రాంగణంలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని చాచా నెహ్రూ అనేవారని దేశ స్వాతంత్రం కోసం అవిశ్రాంతంగా కృషిచేసి,బ్రిటిష్ పాలకులు వెళ్లిపోయిన తర్వాత భారతదేశ అభ్యున్నతికి ఎంతగానో సేవలందించారని,పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారని తెలియజేసి,క్రీడల్లో పాల్గొని నెగ్గిన వారికి మరియు విచిత్ర వేషాధారణలతో పాల్గొన్న చిన్నారులకు బహుమతి ప్రధానం చేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుజాత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## ఆదిత్య లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ప్రాంగణం లో గల ఆదిత్య యూనివర్సిటీ,ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల,ఫార్మసి కళాశాలలు,పాలిటెక్నిక్ మరియు బిజినెస్ స్కూల్ ఫోరెన్సిక్ కళాశాలల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కె అశోక్ కుమార్ తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రంథాలయాలలో జరిగిన కార్యక్రమాలకు కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొని ముందుగా అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రోఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి,డా ఏ రమేష్, రవిశంకర్,చీఫ్ లైబ్రేరియన్ కె అశోక్ కుమార్, లైబ్రరీ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థులు ఎదగాలి





ప్రజాభూమి, వి.ఆర్.పురం

అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం, అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు, నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెదాలని, చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు అన్నారు. గురువారం బాలలాదినోత్సవ సందర్భంగా శ్రీదత్త సాయి జ్ఞాన మందిరం (ఎస్ ఎస్ వై ఏ) వారు ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు చింతరేవుపల్లి, రాజుపేట కాలనీ బాలలకు బహుమతుల ప్రదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ వై ఏ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈఉత్సవం జరుపుకుంటాము, నెహ్రూకు పిల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించిన కోరారు. విద్యా మండలి చైర్మన్ సాయి, రాజుపేట కాలని విద్యా మండలి చైర్మన్ నాగు, పాఠశాల సిబ్బంది, బొర్రా.రాంబాబు, ఉప్పునపల్లి.సాయి, జి ఎస్, శంకర రావు, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ లక్ష్యం తో శ్రద్ద గా చదవాలి..

### ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల లో బాలల దినోత్సవ వేడుకలు.

**-జిల్లా జడ్జి గంధం సునీత**

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,



విద్యార్థుల విద్యాభ్యాస దశ నుంచే లక్ష్యాన్ని ఎన్నుకుని కష్టపడి చదివితే అనుకున్న ఫలితాలను సాధించి భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అదిరోహిస్తాని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గందం సునీత పేర్కొన్నారు.గురువారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక కోటిపల్లి సెంటర్ లో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా జడ్జి గందం సునీత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీమతి గందం సునీత, న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు, డిఈఓ కె. వాసుదేవరావులు భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులందరికీ బాలల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ "కలలు కనండి వాటినిసాకారం చేసుకోండి " అన్న అబ్దుల్ కలామ్ మాటలు స్పూర్తి గా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలను కల్పించిందని, ప్రతి విద్యార్థి వాటిని సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. మనమందరం జాతీయ గీతాన్ని ఆలపించేటప్పుడు దేశం పట్ల గౌరం తో స్ఫూర్తిదాయాకంగా ఉండాలన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖా ధికారి కే వాసుదేవరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, విలువల తో కూడిన భావనల తో నేటి బాలలే రేపటి ఉత్తమ విద్యా వేత్తలుగాఎదగాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు సత్ ప్రవర్తన నేర్పాలన్నారు. పోజిటివ్ దృక్పదాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా అర్బన్ రేంజ్ డి ఐ బి. దిలీప్ కుమార్ మండల స్థాయి లో నిర్వహించిన పోటీలలో విజేతలు గా నిలిచిన 33మందికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మెడల్స్, సరిఫికెట్స్ జిల్లా జడ్జి సునీత చేతుల మీదుగా పంపిణీ చేశారు. జిల్లా విద్యా శాఖాధికారి కె వాసుదేవరావు, అర్బన్ రేంజ్ డి ఐ బి. దిలీప్ కుమార్, సి ఆర్ ఎమ్ టి జయంతి శాస్త్రి, కుమారి లకు న్యాయ సేవాధికార సంస్థ ప్రశంసా పత్రాలను జిల్లా జడ్జి సునీత చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి కె ప్రకాష్ బాబు, అర్బన్ రేంజ్ డి ఐ. బి దిలీప్ కుమార్, అర్బన్ ఎమ్ ఈ వో -2 రమా రజని, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి వి శారదాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెస్ వర్కర్లకు 2 నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి.

### బకాయి జీతాలు చెల్లించకపోతే 16 నుంచి ఆందోళనకు దిగుతాము.

ప్రజాభూమి, కాకినాడ



కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న మెస్ వర్కర్స్ కు 2 నెలల నుంచి కాంట్రాక్టర్ వేతనాలు ఇవ్వడం లేదు. ఏడు నెలల నుంచి కార్మికుల జీతాల నుంచి కట్ చేసుకున్న పీఎఫ్ వాటా సొమ్మును కార్మికుల ఖాతాకు జమ చేయడం లేదు ఈ సమస్యలను ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో డైట్ విభాగం బాధ్యతలు చూస్తున్న డైటిస్ట్ అధికారి ఏ సురేంద్రబాబు వారికి మెస్ వర్కర్లు తమ వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా డైట్ కాంట్రాక్టర్ వారికి ఇన్చార్జిగా ఉన్న సుదర్శన్ ద్వారా వారికి కూడా వినతి పత్రం సమర్పించి ఈనెల 15 లోపు వేతనాలు, కట్ చేసిన పీఎఫ్ సొమ్ము వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో ఈనెల 16వ తేదీ నుంచి ఆందోళనకు దిగుతామని హెచ్చరిక జారీ చేశారు. అతి తక్కువ జీతాలకు పనిచేస్తూ 2 నెలల నుంచి వేతనం లేక మూడోనెల జరిగిపోతూ ఉంటే కుటుంబాలు నెట్టుకు రావడం చాలా కష్టంగా ఉందని తక్షణమే అధికారులు, కాంట్రాక్టర్ బకాయి జీతాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి అనపర్తి ఏడుకొండలు, ఏచూరి శ్రీను, ఎస్ శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో వేడుకగా జిల్లా స్థాయి బాలల దినోత్సవ వేడుకలు

**లక్ష్యం ఉంటే తప్పక విజయం సాధ్యం**
**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**
**అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉంది.**
**కలక్టర్ పి. ప్రశాంతి**

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,






ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కలలను సాకారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పిలుపు నిచ్చారు.గురువారం ఉదయం స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలల దినోత్సవం వేడుకలలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ప్రకాష్ బాబు లు ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బాల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, నేనూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి నేడు ఉన్నతమైన స్థానానికి చేరుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్కూల్స్ పై చదివితే మంచి అవకాశాలు రావనే అపోహలను తొలగించే క్రమంలో ప్రభుత్వ పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని సమాజానికి ఒక సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారు అనుకున్న లక్ష్య సాధనలో వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని పిలుపు నిచ్చారు. తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం అనే విధానంలో ఉన్నత లక్ష్యాలను సాధించడం ఆధారపడి ఉండదని, లక్ష్య సాధన ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారన్నారు. విద్యార్థులు విద్య పట్ల దృష్టి కేంద్రీకరించడం, శ్రద్ధ శక్తులు కలిగి ఉండడం వల్ల అట్టి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆమె అన్నారు. మన జీవితంలో చదువుకున్న చదువులలో ముఖ్యంగా 10వ తరగతి దశలో వచ్చిన మార్కుల ప్రాధాన్యతనే ఆ విద్యార్థి యొక్క ప్రతిభా పాటవాలు అంచనా వేయవచ్చని ఆమె అన్నారు. గడిచిపోయిన కాలం ఎన్నటికీ తిరిగిరాదని, వర్తమాన కాలాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులు కాలాన్ని వృధా చేయకూడదని, గడిచిన కాలం తిరిగి రాదని, ఉన్న కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపు ఇవ్వడం జరిగింది. విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను మనం నిర్దేశించుకుని వాటిని అధిగమిస్తే ఆయా రంగాల్లో విజయం సాధించగలుగుతామని ఆమె అన్నారు. పిల్లల నడవడిక, మంచి చెడుల గురించి అవగాహన కల్పించడం లో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయుల, కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాల్సి ఉంటుందని, చిన్న వయస్సులో మీ వద్ద ప్రతిరోజూ కనీసం 4 నుంచి 5 గంటల సమయం అక్కడే ఉంటారని కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. తల్లితండ్రులపై ఎంత బాధ్యత ఉందో అంతే బాధ్యత మనందరిపై కూడా ఉందన్నారు. ప్రధాన న్యాయమూర్తి గారు పేర్కొన్నట్లు బిందూ అనే అంగన్వాడీ టీచర్ కేంద్రం నిర్వహణా, పిల్లల పట్ల చూపుతున్న శ్రద్ధ వలన చిన్నారులు తల్లితండ్రులు మిగతా ప్రభుత్వ స్కూల్స్ తరహాలో అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. మనం విధులు నిర్వహించే క్రమంలో చూపే శ్రద్ధ, ఇలాంటి ఘటనలు నిదర్శనం అన్నారు. మంచి పౌరులుగా, సమాజం పట్ల, తల్లితండ్రుల పట్ల, గురువుల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించి మంచి పౌరులుగా సమాజం కోసం పాటు పడాలన్నారు.డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు మాట్లాడుతూ, పిల్లలు క్రమ శిక్షణతో ఉండి తమ భవిష్యత్తుని తామే నిర్ణయించు కొవాలన్నారు. పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్లబాధ్యత బాధ్యత కలిగి ఉంటే మంచి పౌరులుగా ఉండే అవకాశం ఉందన్నారు. చదువుపట్ల విధేయత కలిగిఉన్న వారు పరిశీలనాత్మక దోరణి వల్ల తప్పకుండా ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, కె.విజయ కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవ రావు , జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్ జ్యోతి, ఏపీ ఎస్సీ పిఆర్ మెంబర్, ఆదిలక్ష్మి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్, పి సూర్య ప్రభావతి, డి సి పి ఓ, సి. రాజకుమార్, సిడబ్ల్యూ సి మెంబర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనమే నాంది..

**-జిల్లాలో కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

ప్రజాభూమి, కాకినాడ



చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైనా పునాది వేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం కాకినాడ మేన్ రోడ్ లో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, డీఈవో పి.రమేష్ పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రసంగించారు. పుస్తక పఠనం అనేది చాలా మంచి అలవాటని, చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవాలన్నారు. రోజు చదివే పాఠ్య పుస్తకాలతో పాటు లోక జ్ఞానం, విజ్ఞానాన్ని కలిగించే పుస్తకాలు చదవడంపై ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ చిన్నారులకు సూచించారు. రోజు పుస్తక పఠనం చేయడం ద్వారా భవిష్యత్కు అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైన పునాది వేసుకునేందుకు మంచి అవకాశం ఉంటుందన్నారు.గ్రంథాలయాలలో అన్నీ రకాల విజ్ఞాన పుస్తకాలు లభిస్తాయని,ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చిన్నారులకు సూచించారు.

జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమానికి అయ్యంకి వెంకట రమణయ్య నాంది పలికారన్నారు. పాతూరి నాగభూషణం దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి గ్రంథాలయాల ఏర్పాటుకు ఐదు దశాబ్దాల పాటు కృషి చేశారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమాలకు గ్రంథాలయాలు నిలయాలుగా పనిచేశాయని డీఈవో పి.రమేష్ ఈ సందర్భంగా చిన్నారులకు గుర్తు చేశారు.జిల్లా ఉప విద్యాశాఖాధికారి నాయిడు వేంకటేశ్వర రావు మాట్లాడుతూ వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పబ్లిక్ సర్వీసు కమిషన్, సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు సంబంధించినవి, ఎన్డిఎ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే సర్వీసు ఉద్యోగాలకు సంబంధించి అవసరమైన పుస్తకాలతోపాటు సాహిత్యం, సంస్కృతం, నవలలు, భక్తి, విద్య, ఆరోగ్యం, చరిత్ర తదితర రకాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, కావున గ్రంథాల యాలను అందరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీఎల్ఎన్ఎస్. వర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో అన్ని శాఖ గ్రంథాలయాలలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు ఈ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ విశిష్టతను ప్రజలకు తెలియజేయడం వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తొలి రోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఇన్చార్జి ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్, సిబ్బంది డి.రవి కుమార్, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, ఎస్.రాజుపాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో అవసరాలను గుర్తించండి! శిక్షణాకార్యక్రమంలో ఎంపిడివో రాంబాబు.

**ప్లానింగ్ ఆన్లైన్ చేయడం తప్పనిసరి.**
**ప్రజలు, అధికారులు సమన్వయంతో పనులు గుర్తించాలి.**

ప్రజాభూమి, రామచంద్రపురం.





గ్రామాల అభివృద్ధిలో బాగంగా తయారుచేసే ప్లానింగ్ విషయంలో ప్రజలు అధికారులు సమన్వయంతో ప్రాధాన్యత క్రమంలో అవసరాలు గుర్తించాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు సూచించారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కాజులూరు ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో గ్రామాల అభివృద్ధిపై ఒకరోజు శిక్షణా తరగతులు మండలస్థాయి అదికారులతో నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి విషయంలో తయారు చేసే ప్రణాళికలు నిధులుని అవసరాలను బట్టి ప్రజల యొక్క సహకారంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో శాఖాపరంగా ఎటువంటి సమస్యలు ఉన్నాయో గుర్తించాలని అన్నారు. తయిరుచేసిన ప్రణాళికలు ఈ గ్రామ స్వరాజ్ యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని తెలిపారు.అలా చేయకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలయ్యే15.వ ఆర్ధికసంఘం నిధులు వచ్చే ఆస్కారం లేదని అన్నారు.గ్రామాల అభివృద్ధి, తదితర అంశాలపై అదికారులకు కార్యక్రమంలో అవగాహన కల్పించారు.అలాగే పలువురు పంచాయతీ కార్యదర్శులు శిక్షణ కార్యక్రమంలో తమతమ అభిప్రాయాలను సలహాలను తెలియజేశారు .ఉదయం 9 గంటల నుండి ప్రారంభమైన కార్యక్రమం సాయంత్రం 6 గంటలవరకూ కొనసాగింది కార్యక్రమంలో ఏవో నాగేశ్వర శర్మ ,సీనియర్ సీనియర్ అసిస్టెంట్ రంగనాయకులు, జూనియర్ అసిస్టెంట్ మైధిలి, టైపిస్టు సూర్యనారాయణ ,కార్యదర్శులు మండలస్థాయి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కె.వి. రవి ప్రసాద్, సిహెచ్ సూర్యప్రకాష్ ,కే .సూరిబాబు, డి ప్రతాప్ ఎంది. జిలాల్ , ఎం .ఎస్. ఎస్.శ్రీనివాసరావు, ఏం.అనంతలక్ష్మి, ఎన్ఆర్ఆజిఎస్ ఎపిఒలు, స్త్రీ శక్తి ఎపిఎం, మండల వ్యవసాయ అధికారి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎఇ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సౌజన్య శ్రేయ, పశువైద్యశాఖ వైద్యులు, ఇఒపిఆర్డి, మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.ఇదిఇలా ఉండగా ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ జిల్లాలోఅమలులో ఉన్నందున ప్రజాప్రతినిధులైన సర్పంచ్లు, ఎంపిటిసిలు కు అవకాశంలేకపోవడంతో మరోసారి శిక్షణా కార్యక్రమం నిర్వహించబడతాదని ఎంపిడివో పేర్కొన్నారు.

## అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలి

**- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**

ప్రజాభూమి, పెదపూడి






కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదపూడి మండలం, శహపురం గ్రామంలో భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమం లో అసువులు బాసిన అమర వీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు ఏపీ ఆర్ సి డివిజన్ ప్రధాన కార్యదర్శి మడికి సత్యం, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వ్యక్తగా, ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు నారాయణమూర్తి,వికలాంగుల హక్కుల వేదిక నాయకులు శ్రీనివాస్, నాయకులు అప్పారావు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు ఎల్లే సత్తిబాబు లు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు సభలో ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో వివక్షత, అంటరానితనం, అస్పృశ్యత వంటి రుగ్మతలు పోవాలని, ప్రజలందరూ సమానంగా జీవించాలని భారత విప్లవోద్యమంలో అనేకమంది తమ ప్రాణాలు పునప్రాయంగా అర్పించారని, వారి త్యాగం మరువలేనిది అన్నారు. నేడు సమాజంలో దళితుల, ఆదివాసుల, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్న అవి భూస్వాములకు చుట్టాలుగా ఉన్నాయి తప్ప చట్టాల అమలు కావట్లేదని విమర్శించారు. దళిత, ఆదివాసి, మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని వాపోయారు. ఇటీవల మండపేటలో జరిగిన సంఘటన ఉదాహరణ అన్నారు. దళితవాడలలో మౌలిక వసతులు లేక ఊరికి చివర ఉంటూ వివక్షతకు గురవుతున్నారన్నారు. దున్నేవానికి భూమి పంచిన నాడే దళిత బలహీన వర్గాల ప్రజలకు ఆత్మగౌరవం సిద్ధిస్తుందన్నారు. దళిత బలహీన ప్రజలు తమ హక్కుల కోసం, తమ సమస్యలు పరిష్కారం కోసం అమరుల పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. అలా పోరాడిన నాడే అమరులకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు,ఏపీఆర్సిఎస్ నాయకులు దేశెట్టి సురేష్,వల్లూరి సత్తిబాబు, బల్ల సోమరాజు, కేశవరపు వీరన్న, బంగారు ప్రసాద్, అనిల్, వల్లూరి వెంకటస్వామి, వల్లూరు రు కుమార్, పండు, మరియమ్మ, సూర్య కుమారి, ఏసు, వల్లూరి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి విద్యానికేతన్లో అంబ రాన్నంటిన జాతీయ బాలల దినోత్సవం



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం లోని వాసవి విద్యానికేతన్ నందు జాతీయ బాలల దినోత్సవం అంగరంగ వైభవంగా 'ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ కె. రంగయ్య మరియు ఏ ఓ కె.రంజిత్ కుమార్ ఆధ్వర్యంలోజరిగాయి. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్నిపురస్కరించు కుని పాఠశాల నందు పాఠస్మృతిక కార్యక్రమాలనునిర్వహించి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి పధానం చేసి పిల్లలందరిని అలరించారు. జాతీయ బాలల దినోత్సవాన్ని ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులు అని వారి చేతుల్లోనేదేశ భవిత ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్క విద్యార్థి,వారి వారి లక్ష్యాలను ఏర్పర్చుకుని దేశానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని కె రంగయ్య విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టినారు ఉపాద్యాయితీ ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలకు తగు సూచనలు చేశారు

# లయోలా పబ్లిక్ స్కూల్ లో బాలల దినోత్సవం

**పిల్లలకు బహుమతులుఅందజేసిన రీజినల్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకటలక్ష్మీనారాయణ**




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం వాసవి విజన్ క్లబ్బాలల దినోత్సవం, నెహ్రూ పుట్టినరోజు పరిష్కరించుకొని నా లయోలా పబ్లిక్ స్కూల్ నందు, స్కూలు వారి సహకారముతో విద్యార్థులకు వివిధ రకములైన పోటీలలో ప్రతిబా కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానము చేసి, తదుపరి పిల్లలకు పంచి న వాసవి విజన్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ప్రెసిడెంట్: చినమనగొండ శివకుమార్, ట్రెజరర్ లింగం పూర్ణచంద్రరావు, రీజియన్ చైర్ పర్సన్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరివెంకటేశ్వర్లు, స్కూల్ హెడ్మాస్టర్ పి.చెంచిరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడము జరిగినది.

# కమల కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి న చైర్మన్ పి పవన్ కుమార్**




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం కమల కాన్సెప్ట్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్ ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి కమల విద్యా సంస్థల అధినేత పి. పవన్ కుమార్ హాజరై పిల్లలను గురించి వివరిస్తూ అందరూ అనుభవించే బాల్యం. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలలదినోత్సవంలుజరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలలదినోత్సవం .జరుపు కుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు అని చెప్తూ సందేశం ఇచ్చారు. మరియు కమల కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ యం.పి.పుల్లయ్యమాట్లాడుతూ పిల్లలు మంచి విద్య బుద్దులు నేర్చుకొని భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరు నెహ్రూ జీవితాన్ని అవలంబించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిల్లలు డాన్స్ లు స్కిట్ లు వేశారు. అనంతరం పిల్లలకు బహుమతులు

# గౌరీ దేవి పూజలో పాల్గొన్న తులసి రెడ్డి దంపతులు



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి బలిజ సంఘం వీధిలో శ్రీ గౌరీ దేవి ఆలయం లో కార్తీక మహో త్సవం పూజా కార్యక్రమంలో బుధవారం రాత్రి తులసి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కుల్లాయప్ప, కటికచంద్ర శేఖర్, గౌరవాధ్యక్షులు రెడ్డెయ్య, రంగయ్య, ఉపాధ్యక్షులు రామచంద్ర, ఆరుసేర్ల సుబ్బరాయుడు, లక్ష్మి నారాయణ తదితరులు తులసి రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ గౌరీ దేవి ఆది పరా శక్తి అని, పవిత్రతకు, స్వచ్ఛతకు, శుభానికి ప్రతి రూపం అన్నారు. కార్తీక మాసం తెలుగు మాసాలలో మహామహిమాన్వితమైన మాసం అన్నారు.తులసి రెడ్డి దంపతులతో పాటు ఉత్తన్న, బాలం సుబ్బ రాయుడు, వినయ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కె.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఅతిథి ఉపన్యాసం



ప్రజాభూమి, కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వర రావు అధ్యక్షతన కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో "గెస్ట్ లెక్చర్" కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గణపవరం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకుడు షేక్ మొయిన్ అన్సారీ బెంజీన్ మరియు వాటి సమ్మేళనాల చర్యాత్మకత గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకురాలు పర్యావరణంపై కర్బన సమ్మేళనాల ప్రభావం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులందరూ కలిసి అధ్యాపకుడు అన్సారీ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ.క్యూ.ఎ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, ఉమ బేబీ మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలుర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కాపురండివిజన్ ఉప విద్యాధికారి శామ్యూల్ జార్జ్, మార్కాపూర్ మండల తాసిల్దార్ చిరంజీవి, ఏ వన్గ్లోబల్ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చందలూరి శ్రీధర్..జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు టి.యన్ జగన్నాథ్. తదితరులు పాల్గొన్నారు.డివిజన్ ఉప విద్యాధికారి సామ్యూల్ జార్జ్ మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనదని దానినివీల నైనంతగా ఆస్వాదించాలని ప్రతి ఒక్కరికి బాల్యం మరుపురాని జ్ఞాపకం గా ఉండాలని నేటిబాలులు రేపటి పౌరులని.. బాల్యం పునాది పైనే మన జీవితం ఉంటుందని తెలియ జేశారు.ప్రతి ఒక్కరూ బాల్య దశనుఎంతో చక్కగాఆనందంగా ఆస్వాదించాలనిపేర్కొన్నారు.తరువాత మండలం తాసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ తనకునిజ జీవితంలో ఎదురైన ఎన్నో విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో ఏ వన్ గ్లోబల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బాల్యం అమృతంతో సమానమని దాన్ని ఆస్వాదించడం మన కర్తవ్యం అని తెలియజేశారు.జగన్నాథ్ మాట్లాడుతూ పిల్లలు తమ బంగారు జీవితాన్ని పిల్లల స్థాయిలో ఒక క్రమశిక్షణతో తమ జీవితాన్ని నిర్మించుకోవాలని పిలుపు ఇచ్చారు.పాఠశాలలో పిల్లలకు నిర్వహించిన వివిధ క్రీడాంశాల విజేతలకు ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ షంషీర్ ఆలీభేగ్ సౌజన్యంతో బహుమతులను అందజేశారువిద్యార్థులకు ఆటల పోటీలు, డ్రాయింగ్, క్విజ్, తరగతి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. దాదాపు 120 మంది విజేతలకు ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థుల అందరికీ ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్.కళాశాలయాజమాన్యం మిఠాయిలు పంచడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాలల చిరునవ్వులోనే భారతదేశం భవిష్యత్తు ఇమిడి ఉందని పేర్కొన్నారు.నవ వసంతాల సుదీర్ఘ చరిత్ర గల పాఠశాల నందు ఎంతోమంది విద్యార్థులు తమ బాల్య జీవితం నుంచి ఎన్నో గొప్ప విషయాలు తెలుసుకొని తమ జీవితంలో అత్యుత్తమ వ్యక్తులుగా ఎదిగారని. వక్తలుకొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయుతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# టీటీడీ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్నుమర్యాద పూర్వకంగా కలసిన పివి కృష్ణారావు

ప్రజాభూమి మార్కాపురం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టీటీడీ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన ప్రకాష్ రెడ్డిసన్మానకార్యక్రమంలో.పాల్గొనిమార్కాపురంలో టీటీడీ కల్యాణ మండపానికి నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరి మార్కాపురం ప్రాంతానికి ఒకసారి సందర్శించవలసినదిగా ఆహ్వానించడం జరిగినది స్పందించిన భాను ప్రకాష్ రెడ్డి తప్పకుండా వస్తాను అని సానుకూలంగా స్పందించి నారు పీవీ కృష్ణారావు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి



# చంద్రగిరి చారిత్రక ప్రదేశమే కాదు ఆధ్యాత్మిక ప్రాంతం కూడా..!

**-సుందరగిరి అయ్యప్ప స్వామిని దర్శించుకున్న పులివర్తి వినీల్...**

ప్రజా భూమి,చంద్రగిరి :




చంద్రగిరి చారిత్రక నేపథ్యం కలిగిన ప్రదేశమే కాక ఆధ్యాత్మిక చింతన గలిగిన ప్రాంతం కూడా అవటం మనకు ఓ గర్వకారణం అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు యువ నాయకుడు పులివర్తి వినీల్ అన్నారు. చంద్రగిరి మండలం ఐతేపల్లి సుందరగిరిపై వెలసిన ధర్మశాస్త్ర సుందరగిరి అయ్యప్ప దేవస్థానంలో కేరళ తాంత్రులచే గురువారం రాత్రి నిర్వహించిన పడిపూజలో వినీల్ పాల్గొన్నారు. యువ నాయకుడికి స్థానిక కూటమి పార్టీల యువత పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ జయ జయ ద్వానాల మధ్య ఆహ్వానం పలికారు. నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించిన పడి పూజలో వినీల్ బాబు సాంప్రదాయ దుస్తులతో పాల్గొని భక్తి పారవశులయ్యారు. అయ్యప్ప స్వామిని దర్శించుకుని అర్చకులచే ఆశీర్వాదము పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వినీల్ మాట్లాడుతూ మహిమ గలిగిన అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొనటం తన పూర్వజన్మ సుకృతంగా చెప్పారు. చంద్రగిరి చుట్టుప్రక్కల పలు ముఖ్యమైన దేవాలయాలు ఉండటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో భక్తి భావాన్ని పెంచుతున్నాయని చెప్పారు. తర తమ భేదాలు మరిచి అన్ని ప్రాంతాల ప్రజలు అయ్యప్ప స్వామి మాలలు ధరించి వేకువజామునే నియమాలను సారంగా పూజలు చేయటం ఎంతో పుణ్యకార్యంగా చెప్పకు వచ్చారు. ఆలయాలు మన సాంప్రదాయాలు సంస్కృతికి ఆలవాలంగా వినీల్ వివరించారు. 18 మెట్లకు అధిపతి అయిన అయ్యప్ప స్వామి చంద్రగిరి ప్రాంతాన్ని సుభిక్షంగా ఉండేటట్లు చేయగలరని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సుందరగిరి అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించటం ఓ చెప్పరాని అనుభూతిని కలిగిస్తున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు, యువత పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ గా రఘు రామకృష్ణంరాజుఎన్నిక

**-అభినందించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...**

ప్రజా భూమి,చంద్రగిరి:



రచ్చబండ నిర్వాహకులు ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామ కృష్ణం రాజు రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా ఎన్నిక కావటం ఓ గొప్ప విషయమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రఘురామ కృష్ణం రాజు రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికైన శుభసందర్భంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయనను కలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకోవటానికి రఘురామ కృష్ణం రాజు రచ్చబండ పేరుతో ఎన్నో మీడియా సమావేశాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఎంపీగా గెలిచిన త్రిబుల్ ఆర్ ని సైకో జగన్మోహన్ రెడ్డి అతని నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వకుండా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. అక్రమ మార్గంలో రఘురామ కృష్ణం రాజు పైన కేసులు బనాయించి సిఐడి ద్వారా అరెస్టు చేయించి హత్య చేయడానికి కూడా ప్రయత్నించారని తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం కల్పించిన ఎన్నో అవరోధాలను రఘురామ కృష్ణం రాజు అధిగమించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేగా ఎంపికై ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ గా ఏకగ్రీవంగా విజయం సాధించటంతో వైసిపి శిబిరంలో వణుకు ప్రారంభమైందన్నారు. ఒక వైపు స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరొకవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ఇద్దరు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఎంపిక కావడం అభినందనీయం, ఆనంద దాయకమని ఎమ్మెల్యే నాని తెలిపారు.

# డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం చిత్రపటాలు ఆవిష్కరణ

**- చిత్రపటాలు ఆవిష్కరించిన పీఠాధిపతి ఉమర్ ఆలీషా**



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో చిత్రల రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న డాక్టర్ ఉమర్ అలీషా కొత్త ఆశ్రమంలో ప్రముఖ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, ఆంధ్ర అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మ చిత్రపటాలను విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా ఆవిష్కరించారని, ఆ చిత్రపటాలను డాక్టర్ చంద్రశేఖర్ హాస్పటల్ అధినేత డాక్టర్ చంద్రశేఖర్ కొనుగోలు చేశారని ఏ టు జెడ్ వాలంటీర్ సారా శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సారా శేఖర్ మాట్లాడుతూ గొప్ప వ్యక్తుల చిత్రపటాలను పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఆవిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానన్నారు.ప్రముఖుల యొక్క జీవిత చరిత్రలు, చిత్రపటాలు నేటి తరం విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ చిత్రపటాలను ప్రతి పాఠశాలకు తీసుకువెళ్లి విద్యార్థుల ఎదుట ప్రదర్శిస్తామన్నారు. అతి తక్కువ ధరకే వారికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెరువులు సూరిబాబు అల్లవరపు నగేష్ మాణిక్యాలరావు రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు

# మమత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో అగ్రహారం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర మమత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు,ప్రిన్సిపాల్ కట్ట నాగేశ్వర దంపతులు ముందుగా జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి బాలల దినోత్సవం వేడుకల ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్టేజ్ మీదకు వచ్చి జవహర్లాల్ నెహ్రూ గురించి వివరించారు.అనంతరం ఆటలు పాటలు డాన్సులతో అందర్నీ ఆకర్షించారు. ప్రిన్సిపల్ కట్ట నాగేశ్వర ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కట్ట నాగేశ్వర మీడియాతో మాట్లాడుతూమన భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తూ బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని 1991 లో ఆకుల సూర్యనారాయణ మమత స్కూల్ స్థాపించినారు. అప్పటినుంచి బాలల దినోత్సవం వేడుకలు గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటున్నామని. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దరమే మా స్కూల్ ప్రధాన అంశాన్ని మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సతీష్, బి సంతోషి శివ జ్యోతి సత్యవేణి సూర్యవతి వీరభవాని సూరిబాబు ఝాన్సీ ప్రసన్న జి రష్మీ పాల్గొన్నారు.

# ఆదిత్యలో శ్రీ సహస్ర చండీయాగం

ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సహస్ర చండీ యాగం మూడవ రోజు చతుర్వేద పారాయణం,పురస్సర ,రుద్రాభిషేకం, చండీ హెూమం,చండీ పారాయణ,నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.వేదపండితుల వేదోక్త మంత్రాలతో ఆదిత్య ప్రాంగణం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మ దర్శనం చేసుకున్నారు.ఆదిత్య కుటుంబ సభ్యులతో పాటు బంధు మిత్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# సినిమా

## ఈ స్థాయి స్పందన ఊహించలేదు




వెంకీ అట్లూరి, సూర్యదేవర నాగవంశీ

దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. దీపావళి కానుకగా విడుదలైన ఈ చిత్రానికి విశేష ప్రేక్షకాదరణ లభిస్తోంది. షో, షోకి వసూళ్లు భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు వెంకీ అట్లూరి తమ సంతోషాన్ని మీడియాతో షేర్ చేసుకున్నారు.

నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "సోషల్ మీడియాలో ఎక్కడా సినిమా గురించి ఒక్క నెగటివ్ కామెంట్ కూడా కనిపించలేదు. అంతలా సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చింది. మా సినిమా పట్ల ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమకు మాటల్లో చెప్పలేనంత సంతోషం కలుగుతోంది. బాలకృష్ణ 109వ సినిమా టీజర్, విడుదల తేదీకి సంబంధించిన అప్డేట్‌ను వారం రోజుల్లో ఇస్తాం. రాబోయే రోజుల్లో ఒక భారీ రాజకీయ నేపథ్యం ఉన్న సినిమా చేసే ఆలోచన ఉంది. అలాగే మా బ్యానర్‌లో భిన్న సినిమాల నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తున్నాం' అని తెలిపారు.

'నిర్మాత నాగవంశీ ఈ సినిమా మీద ఎంతో నమ్మకంగా ఉన్నారు. సినిమా విడుదలకు ముందే ఈ సినిమాకి ఎక్కడైనా నెగటివ్ కామెంట్ వస్తే అడగండని చెప్పారు. అయితే ఈస్థాయి స్పందన లభిస్తుందని నేను కూడా ఊహించలేదు. ప్రీమియర్ షోల నుంచే సినిమాకి ఎంతో మంచి టాక్ వచ్చింది. దర్శకుడిగా ఇంత మంచి పేరు రావడమనేది చాలా అరుదైన విషయం. ఈ సినిమా పట్ల మీడియా మద్దతుకి, ప్రేక్షకుల ఆదరణకి చాలా చాలా థ్యాంక్స్. పండగ అయినా కూడా మొదటిరోజు మంచి వసూళ్లు రావడం సంతోషంగా ఉంది. తెలుగు రాష్ట్రాలతో పాటు అన్ని చోట్ల మంచి స్పందన లభిస్తుంది. మలయాళ ప్రేక్షకులు దీనిని డబ్బింగ్ సినిమాలా చూడటంలేదు. సొంత సినిమాగానే భావిస్తున్నారు' అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

## దేశం కోసం.. ధర్మం కోసం



రాకేష్ వర్రే

రాకేష్ వర్రే టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం 'జితేందర్ రెడ్డి'. 'ఉయ్యాలా జంపాల, మజ్ను' సినిమాలు తీసిన విరించి వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈనెల 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటూ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడేలా చేసింది.

ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునే అంశాలతో ఉండగా, ప్రధాన పాత్ర పోషించిన రాకేష్ నటన హైలైట్‌గా నిలిచింది. నిజ జీవిత ఘటనలు ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అన్ని సన్నివేశాలను చక్కగా చిత్రీకరించారు. కాలేజీ రోజుల నుంచే ప్రజా సమస్యల కోసం పోరాడుతూ దేశం కోసం, ధర్మం కోసం నక్సలైట్లతో జితేందర్ రెడ్డి చేసిన పోరాటాన్ని ఈ సినిమాలో చూపించారు.

అంతే కాకుండా ఆ తర్వాత అతను రాజకీయాల్లోకి రావడం, అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న సీనియర్‌తో మాట్లాడటం ట్రైలర్‌లో చూపించారు. యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో డైలాగ్స్ ప్రధాన ఆకర్షణగా ఉన్నాయి. చక్కని కెమెరా వర్క్‌కి నేపథ్య సంగీతం కూడా తోడవడం కలిసొచ్చే అంశం. టెక్నికల్‌గా ఈ సినిమా అన్ని విభాగాల్లో టాప్‌గా నిలిచింది. రాకేష్ ఇప్పటి వరకు పోషించిన అన్ని పాత్రల్లోకి ఇది చాలా డిఫరెంట్ అని తెలుస్తుంది. 1980 కాలంలో జగిత్యాల చుట్టు పక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన సినిమా ఇది అని చిత్ర బృందం తెలిపింది. ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు.



రామ్ చరణ్

## అంచనాలు మించేలా..

రామ్ చరణ్, డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు.

డిఫరెంట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో మేకర్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచుతున్నారు. ఈ అంచనాలను మరింత రెట్టింపు చేసేలా ఈనెల 9న టీజర్‌ను విడుదల చేస్తున్నారు. దీంతో మెగాభిమానులు, సినీ ప్రేక్షకుల్లో ఎగ్జైట్‌మెంట్ మరింత పెరిగింది. టీజర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ గమనిస్తే రైల్వే ట్రాక్‌పై రామ్‌చరణ్ కూలింగ్ గ్లాస్ పెట్టుకుని లుంగీ, బనియన్‌తో పక్కా మాస్ లుక్‌లో అందర్నీ అలరిస్తున్నారు.

ఈ లుక్ ఉన్న పోస్టర్‌ను మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, ఈ సినిమాలో ట్రైన్ ఫైట్ ఉండబోతుందని, ఆ ఫైట్ అందరి అంచనాలను మించేలా ఉంటుందని చెప్పటంతో అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్నాయి.

ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్స్, 'జరగండి జరగండి..', 'రా మచ్చా మచ్చా' సాంగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చాయి. డైరెక్టర్ శంకర్ లార్జర్ దేన్ లైఫ్ సినిమాలను తెరకెక్కించటమే కాకుండా, అభిమానులకు, ప్రేక్షకులకు డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తుంటారు. రామ్ చరణ్‌లాంటి మాస్ హీరో ఉన్నప్పుడు ఆ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంటుందో చూడాలని మెగాభిమానులు, మూవీ లవర్స్ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన తెరకెక్కించిన సినిమాలను మించేలా దీన్ని ఆయన రూపొందిస్తున్నారు. పవర్‌ఫుల్ రోల్‌లో చరణ్‌ను ప్రెజెంట్ చేస్తున్నారు శంకర్. రామ్ చరణ్ కెరీర్‌లోనే హయ్యెస్ట్‌గా ఈ సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను 'ఎ' ఫిల్మ్స్ ఫ్యాన్సీ రేటుకి సొంతం చేసుకుంది. ఈ భారీ చిత్రానికి తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రముఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీ ప్రైజ్‌కి దక్కించుకుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. అంజలి, సముద్రఖని, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.

## ప్రేక్షకుల ప్రశంసలు ఆనందాన్నిస్తున్నాయి



సుజీత్, సందీప్

'క' సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ఈ ఫీలింగ్‌ని మాటల్లో చెప్పలేకపోతున్నాం' అని అంటున్నారు దర్శక ద్వయం సుజీత్, సందీప్.

హీరో కిరణ్ అబ్బవరం నటించిన భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. రీసెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద దీపావళి విజేతగా నిలిచింది. థ్రిల్లర్ సినిమాల్లో ఓ సరికొత్త ప్రయత్నంగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది.

ఈ సినిమా సక్సెస్ పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దర్శక ద్వయం సుజీత్, సందీప్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.


### ఈ దీపావళిని ఎంతో స్పెషల్ చేశారు : సుజీత్

'పరిశ్రమలో విజయం సాధిస్తేనే మనుగడ అనుకున్నాం. అందుకే పట్టుదలగా సినిమా చేశాం. థియేటర్స్‌లో ప్రేక్షకులు సినిమా చూస్తూ చివరలో స్టాండింగ్ ఓవేషన్ ఇస్తున్నారు. మేము ఈ కథ అనుకున్నప్పుడు ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అని భయపడ్డాం. కానీ ఈరోజు ప్రేక్షకులు కథకు చాలా కనెక్ట్ అవుతున్నారు. ప్రేక్షకులు మేము ఆశించిన ఫలితాన్ని ఇచ్చారు. ఈ దీపావళిని ఎంతో స్పెషల్ చేశారు. మా కుటుంబ సభ్యుల సంతోషానికి హద్దు లేదు. హీరో కిరణ్ మమ్మల్ని సోదరుల్లా చూశారు. ఇకపై మేం చేసే సినిమాలను స్ట్రాంగ్ కంటెంట్‌తో, యూనిక్ స్టోరీస్‌తో, ఇంటర్నేషనల్ రేంజ్ ఐడియాస్‌తో చేస్తాం. ఈ సినిమాకు ప్రీక్వెల్ చేసే ఆలోచన ఉంది. కృష్ణగిరి ఊరు నేపథ్యం ఏంటి?, ఆ ఊరిలోని ప్రత్యేకతలకు కారణాలు ఏంటి అనే అంశాలు ప్రీక్వెల్‌లో చూస్తారు'.

### 'క'కి ప్రీక్వెల్ చేస్తాం : సందీప్

'మా సినిమాకు ప్రేక్షకులు ఇచ్చిన విజయం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇస్తోంది. సోషల్ మీడియాలో ఎక్కడైనా మా సినిమా గురించి నెగిటివ్‌గా వస్తే ప్రేక్షకులే వాటికి సమాధానాలు ఇస్తున్నారు. ఒకప్పుడు థియేటర్స్ దగ్గర హౌస్ ఫుల్ బోర్డ్స్ చూశాం. ఇప్పుడు మా సినిమాకు అలా హౌస్‌ఫుల్స్ కావడం గ్రేట్ ఫీల్ ఇస్తోంది. ఏపీ, తెలంగాణ అంతటా థియేటర్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. హీరో కిరణ్ వల్లే ఇంత ఘన విజయం మాకు సాధ్యమైంది. డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మా ప్రాజెక్ట్‌లోకి వచ్చినప్పుడే మాకు ఎంతో నమ్మకం కలిగింది. మన సినిమా సేఫ్ హ్యాండ్స్‌లోకి వెళ్లిందని అనుకున్నాం. బడ్జెట్ కాదు సబ్జెక్ట్ బాగుంటే ఇంటర్నేషనల్ లెవెల్‌కు సినిమాలు తీసుకెళ్లవచ్చని డైరెక్టర్ రాజమౌళి చెప్పినట్లు మా రాబోయే సినిమాలను సరికొత్తగా రూపొందించే ప్రయత్నం చేస్తాం'.

## సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్



మోహన్‌లాల్

2019లో 'లూసిఫర్' విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఎల్2 ఎంపురాన్' తెరకెక్కుతోంది. లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది.

మోహన్‌లాల్ హీరోగా రాబోతోన్న ఈ చిత్రంలో సౌత్ స్టార్‌లు నటిస్తున్నారు. తొలి భాగం హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు.

మోహన్ లాల్, యాక్టర్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావటంతో అభిమానుల్లోనూ అంచనాలు ఆకాశన్నంటాయి.

ఇటీవల మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా ఖురేషి అబ్రమ్‌గా విడుదల చేసిన లుక్, అలాగే పృథ్వీరాజ్ సుకుమార్ పోషిస్తోన్న క్యారెక్టర్ జయేద్ మసూద్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేయగా అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఇంకా ఈ చిత్రంలో టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా అయ్యప్పన్ తదితరులు మరోసారి వారి పాత్రలతో మెప్పించబోతున్నారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 27న ఈ చిత్రం తెలుగు, మలయాళం, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్‌ను తెలియజేస్తూ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఈ చిత్రానికి నిర్మాతలు: సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్, రచన: మురళీ గోపి, సినిమాటోగ్రఫీ: సుజిత్ వాసుదేవ్, మ్యూజిక్: దీపక్ దేవ్, ప్రొజెక్ట్ డిజైన్: పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్, ప్రొడక్షన్ కంట్రోలర్: సిదు పనకల్, ఆర్ట్: మోహన్ దాస్, ఎడిటర్ : అఖిలేష్ మోహన్.

# సినిమా

## హిట్ కొట్టేశాం అంటున్నారు



కిరణ్ అబ్బవరం, నయన్ సారిక

హీరో కిరణ్ అబ్బవరం నటించిన లెటెస్ట్ మూవీ 'క'. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

ఈ సినిమా రెండు రోజుల్లో 13.11 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ నేపథ్యంలో శనివారం సక్సెస్‌మీట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.

నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 'నేనేనా ఇంత పెద్ద సూపర్ హిట్ సినిమా చేశాననిపిస్తోంది. ఇంకా నమ్మకం కుదరడం లేదు. అందుకే సక్సెస్ కిక్ రావడం లేదు. నా టీమ్ అందరికీ శుభాకాంక్షలు చెబుతున్నా' అని చెప్పారు.

'ఈ సినిమా నా దగ్గరకు తీసుకొచ్చినప్పుడు ఈ సినిమాతో ఏదో మ్యాజిక్ జరుగుతుంది. మనం ఇరవై కోట్లు కాదు వంద కోట్ల సినిమా కొడుతున్నాం అని హీరో కిరణ్ చెప్పాడు. అతని మాటలే నాలో ఎంతో నమ్మకాన్ని కలిగించాయి. ఆ నమ్మకం ఈ రోజు నిజమైంది' అని డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'ఘన విజయాన్ని అందించి ఈ దీపావళికి నాకు పెద్ద గిఫ్ట్ ఇచ్చారు. థియేటర్స్ పెంచాలనే డిమాండ్ పెరుగుతోంది. సినిమా పరిశ్రమ నుంచి కూడా చాలామంది అప్రిషియేట్ చేస్తున్నారు. హిట్ కొట్టాడు అనకుండా హిట్ కొట్టేశాం అంటున్నారు. ఇది తమ విజయంగా భావిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు.

## ఆద్యంతం వినోదభరితం



చేతన్‌కృష్ణ, అనిల్ రావిపూడి

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించిన సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎం.ఎస్. రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు.

సాయి కిషోర్ మచ్చా దర్శకుడు. గోపీ మోహన్ స్టోరీ, స్క్రీన్ ప్లే అందించారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఫుల్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఇది. ట్రైలర్ ఆకట్టుకుంది. ఇండస్ట్రీలోని 80% ఆర్టిస్టులు ఈ సినిమాలో నటించారు. ప్రొడ్యూసర్ రామ్ కుమార్, డైరెక్టర్ సాయి కిషోర్ చేసిన ఈ ప్రయత్నం సక్సెస్ కావాలి. సినిమాకు మంచి రెవెన్యూ రావాలి' అని తెలిపారు.

భూపతి ఫ్యామిలీలో కాబోయే అల్లుడిగా ఎన్‌ఆర్‌ఐ వెన్నెల కిషోర్ అడుగుపెట్టడంతో ట్రైలర్ బిగిన్ అయ్యింది. ఆయన కజిన్‌గా హీరో చేతన్ అరంగేట్రం చేస్తాడు. పెళ్లి ఇంట హీరోతో పాటు వెన్నెల కిషోర్ చేసిన హంగామా కావాల్సినంత ఫన్ క్రియేట్ చేసింది. ఫారిన్‌లో ఉన్నప్పుడే అతనికి హీరోయిన్‌తో లవ్ స్టోరీ ఉంటుంది. హీరో ప్రేమకథకు, అతను ఈ ఊరికి రావడానికి సంబంధం ఏంటి?, తండ్రిని ప్రాణంగా ప్రేమించే కొడుకుగా హీరో ఆయన కోసం ఏం చేశాడు? అనేది ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. గోపీసుందర్ కంపోజ్ చేసిన మూడు ఛాట్‌బస్టర్ సాంగ్స్ ట్రైలర్‌కు ఆకర్షణగా నిలిచాయి. ఎంటర్‌టైన్‌మెంట్, లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్, సూపర్ హిట్ మ్యూజిక్‌తో సాగిన ట్రైలర్ థియేటర్‌లో సినిమా చూసేందుకు కావాల్సినంత ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది అని చిత్ర యూనిట్ తెలిపింది.



సాయి రాజేష్, అనంత శ్రీరామ్, ఎస్‌కేఎన్

## 'బేబీ'కి మరో ప్రతిష్టాత్మక అవార్డు

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్‌కేఎన్ నిర్మాణంలో, దర్శకుడు సాయి రాజేష్ రూపొందించిన చిత్రం 'బేబీ'. ఈ సినిమాకి మరో గౌరవం దక్కింది. ఈ చిత్రానికి లిరిక్స్ అందించిన అనంత శ్రీరామ్ బెస్ట్ లిరిక్ రైటర్‌గా ఐఫా అవార్డ్ సొంతం చేసుకున్నారు. ఆయన రాసిన 'ఓ రెండు మేఘాలిలా..' పాటకు ఐఫా అవార్డ్ దక్కింది. దీంతో ఈ సినిమాకు ఆయన బెస్ట్ లిరిక్ రైటర్‌గా అన్ని మేజర్ అవార్డ్స్‌ని స్వీప్ చేశారు.

ఈ సినిమాకు ఇప్పటిదాకా ఫిలింఫేర్, సైమా, గామా వంటి అనేక గొప్ప పురస్కారాలు దక్కాయి. ఈ సినిమాకు ప్రేక్షకుల రివార్డ్స్‌తో పాటు ప్రతిష్టాత్మక అవార్డ్స్ దక్కుతున్నాయంటే ఆ ఘనత ఈ ప్రేమ కథను హృద్యంగా తెరపై ఆవిష్కరించిన డైరెక్టర్ సాయి రాజేష్‌కే దక్కుతుంది. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్, డైరెక్టర్ సాయి రాజేష్ కాంబినేషన్‌లో ఈ సినిమా బాలీవుడ్‌లో రీమేక్ అవుతోంది అని చిత్ర బృందం పేర్కొంది.

## 'మట్కా'
### పక్కా మాస్ ఎంటర్‌టైనర్



మీనాక్షి చౌదరి, వరుణ్ తేజ్

వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న చిత్రం 'మట్కా'.

వరుణ్ తేజ్ హీరోగా కరుణ కుమార్ దర్శకత్వం వహించారు. శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ని చిరంజీవి లాంచ్ చేశారు.

ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ,'ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఆడియెన్స్‌కి ఒక కొత్త అనుభూతి ఇవ్వడానికి మా టీమ్ అంతా చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశాం. ఈనెల 14న ఈ సినిమా మీ ముందుకు వస్తోంది. నేను మాస్ సినిమా చేసి కొంచెం గ్యాప్ వచ్చింది. ప్రతి ఒక్కరికీ ఈ సినిమా నచ్చుతుందని నమ్మకం ఉంది. ఫ్యాన్స్ అందర్నీ హ్యాపీ చేసే సినిమా అవుతుంది. చిరంజీవికి ట్రైలర్ చాలా నచ్చింది. చాలా మాస్‌గా ఉందని ఆయన కాంప్లిమెంట్ ఇవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇది చాలా ఇంపాక్ట్‌ఫుల్ స్టోరీ. పాత్రల తీరు తెన్నులు, వరల్డ్ బిల్డింగ్ చాలా కొత్తగా ఉంటాయి. వాసు క్యారెక్టర్‌తో ఆడియెన్స్ ట్రావెల్ అవుతారు. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా ఇది' అని తెలిపారు.

'ఇదొక స్పెషల్ ప్రాజెక్ట్. ఒక కొత్త వరల్డ్‌ని క్రియేట్ చేసాం. ఇందులో చాలా మంచి క్యారెక్టర్ చేశాను. ట్రైలర్ అదిరిపోయింది. జీవి ప్రకాష్ మ్యూజిక్ అద్భుతంగా ఉంది' అని హీరోయిన్ మీనాక్షి చౌదరి చెప్పారు.

డైరెక్టర్ కరుణ్ కుమార్ మాట్లాడుతూ,'మెగా అభిమానులందరికీ నేను ఒక ప్రామిస్ చేయదల్చుకున్నాను. వరుణ్‌ని మీరు ఎలా చూద్దామనుకుంటున్నారో, ఎలాంటి సినిమాలో చూద్దాం అనుకుంటున్నారో ఆ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్న సినిమా ఇది. నటుడిగా ఆయనలోని అన్ని కోణాల్ని ఈ సినిమా ఆవిష్కరిస్తుంది. 40 ఏళ్ల క్రితం జరిగిన ఒక ట్రూ ఇన్సిడెంట్‌ని బేస్ చేసుకుని తీసిన సినిమా ఇది' అని అన్నారు.

'చాలా కాన్ఫిడెంట్‌గా చెప్తున్నాను ఈ సినిమా మీ అందరికీ మంచి మాస్ ఎంటర్టైనర్' అని ప్రొడ్యూసర్ రజిని తాళ్లూరి చెప్పారు. మరో ప్రొడ్యూసర్ డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,'టీజర్ లాంచ్‌లో చెప్పినట్టు కరుణ్ కుమార్ కథ ఫస్ట్ డే విన్నప్పుడు నుంచి ఇప్పుడు చూసిన ట్రైలర్‌కి, నిన్న చూసిన ఎడిట్ రూమ్ అవుట్‌పుట్‌కి చాలా తేడా ఉంది. సినిమాని ఇంత అద్భుతంగా మలచిన డైరెక్టర్‌కి థ్యాంక్స్. వరుణ్ క్రేజీగా కనిపిస్తున్నారు' అని తెలిపారు.

హీరో కార్తికేయ మాట్లాడుతూ, 'నన్ను నమ్మి ఇందులో నటించే అవకాశం ఇచ్చిన కరుణ్ కుమార్‌కి థాంక్స్. నేను నా బెస్ట్ ఇచ్చాను. ఈనెల 14న థియేటర్లో ఒక కొత్త వరల్డ్‌ని ప్రేక్షకులు చూడబోతున్నారు' అని అన్నారు.

## భారీ స్థాయిలో రిలీజ్



లక్ష్మీ రాయ్

లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఝాన్సీ ఐపీఎస్'. గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళంలో విడుదలై, ఘన విజయాన్ని సాధించిన ఈ చిత్రం ఈనెల 22న తెలుగులో విడుదలకు సిద్ధమైంది. ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'తమిళంలో సూపర్ హిట్ అయిన ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. లక్ష్మీ రాయ్ త్రిపాత్రాభినయం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. ఫైట్ మాస్టర్ థ్రిల్లర్ మంజు కంపోజ్ చేసిన 8 ఫైట్స్ లక్ష్మీ రాయ్ కెరీర్లో మైలు రాయిగా నిలిచిపోతాయి. ఈ చిత్రానికి ఫైట్స్ కూడా హైలెట్‌గా నిలుస్తాయి. మా ఆర్ కె బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రమిది. లక్ష్మీ రాయ్ చేసిన మూడు క్యారెక్టర్స్ డిఫరెంట్ షేడ్స్‌లో ఉంటాయి. విద్యార్థులను మాదక ద్రవ్యాలకు అలవాటు చేసి, యువత భవిష్యత్‌ను పెడదారి పట్టించే డ్రగ్స్ ముఠా ఆటకట్టించే ఐపిఎస్ ఆఫీసర్‌గా, గ్రామాల్లో రౌడీల అగడాలకు అడ్డుకట్ట వేసే ఉగ్రనారిగా, కుర్రకారును ఉర్రూతలూగించే గ్లామర్ పాత్రల్లో లక్ష్మీ రాయ్ తన నట విశ్వ రూపాన్ని ప్రదర్శించింది. విజయశాంతి నటించిన 'కర్తవ్యం' ఇలాంటి సినిమాలకు స్ఫూర్తి. ఆ సినిమాతోనే విజయశాంతి లేడీ సూపర్‌స్టార్‌గా ఎదిగారు. ఆ చిత్రం ఎలాంటి విజయాన్ని సాధించిందో, ఈ చిత్రం కూడా ఘన విజయాన్ని సాధిస్తుంది. సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈనెల 22న ప్రపంచవ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపారు.

## అద్భుతమైన ట్విస్టులతో 'బ్లాక్ మ్యాజిక్'



రజిత్ రావు

ఏ2బీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై 'బ్లాక్ మ్యాజిక్' చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు నిర్మాత రజిత్ రావు తెలిపారు. దీపావళి సందర్భంగా ఈ మూవీ టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ను లాంచ్ చేశారు.

ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అందరిలోనూ ఆసక్తిని పెంచుతోంది. మలయాళ దర్శకుడు సురేష్ ఉన్నితన్ దర్శకత్వం వహిస్తున్నారు. 'ప్రేమిస్తే' భరత్ హీరోగా నటిస్తున్నారు. లేఖ ప్రజాపతి, స్నేహ అజిత్ హీరోయిన్లు. సీనియర్ నటులు లాల్, అజ్మల్ అమీర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత రజిత్ రావు మాట్లాడుతూ, 'ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పూర్తయ్యింది. డిసెంబర్‌లో సినిమా రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నాం. మంచి కాన్సెప్ట్ ఉన్న కథ ఇది. బ్లాక్ మ్యాజిక్ అని టైటిల్ పెట్టామంటే.. ఈ కథ ఏ తరహాలో ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. నెక్ట్స్ ఏం జరుగుతుందనే క్యూరియాసిటీ మాత్రం సినిమా ఆసాంతం ప్రేక్షకులకు ఉంటుంది. ట్విస్టులు, టర్న్‌లు అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తాయి' అని తెలిపారు.

'ఈ చిత్రంలో అద్భుతమైన ట్విస్ట్‌లు ఉంటాయి. థియేటర్స్‌లో ప్రేక్షకులు థ్రిల్ ఫీల్ అయ్యే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి మంచి కాన్సెప్ట్‌తో ఉన్న సినిమాకి దర్శకత్వం వహించే అవకాశం ఇచ్చిన నిర్మాత రజిత్‌రావుకు థ్యాంక్స్. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తుంది' అని దర్శకులు సురేష్ ఉన్నితన్ చెప్పారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే : శ్రీ కుమార్ ఆర్యాటీ, సినిమాటోగ్రాఫర్ : జామ్ అయ్యనాథ్, సంగీతం : బిజిబాల్, ఆర్ సోమశేఖరన్.

## బాలలే దేశ భవిష్యత్తు..మంచి పౌరులుగా ఎదగాలి
### - కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



నేటి బాలలే దేశ భవిష్యత్తు అని అందుకు అనుగుణంగా మంచి పౌరులుగా ఎదగాలని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్ర పాణిరెడ్డి ఆకాంక్షించారు. గురువారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. విధ్యార్థులు నెహ్రూ వేషధారణలతో వేడుక విశిష్టతపై ప్రశంగించారు. వేదికపై విధ్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఉత్సహా, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. ఇతర ప్రదర్శనలతో వేడుకను మరింత ఆనందకరంగా తీర్చిదిద్దారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని నెహ్రూకీ బాలలంటే ఎంతో ఇష్టమని, ఆయన జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి బాల్య దశనుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు వెళ్లాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని, రాబోయే భవిష్యత్ తరాలకు బాసటగా, ఆదర్శంగా నిలవాలన్నారు. నవభారత నిర్మాణానికి పునాదులు కావాలని కోరారు. చదువు, ఆటల పోటిల్లో మక్కువ చూపి రానించాలని సూచించారు. బాలల అభివృద్ధికి పాఠశాల ఎల్లవేళలా తోడ్పాటుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డి తదితర ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాతలు బాలలే- కరస్పాండెంట్ షేక్. రఫీయా

ప్రజాభూమి, వేంపల్లె



నవ భారత నిర్మాతలు నేటి బాలలేనని వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ షేక్. రఫీయా పేర్కొన్నారు. గురువారం జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. దీంతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పండిట్ నెహ్రూ అభివర్ణించారన్నారు. ఆయన ఆశయాలకు అణుగుణంగా చక్కని సమాజం ఏర్పాటు దిశగా విధ్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. చదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే గుర్తింపు లభ్యమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలి
### - భవిత కేంద్ర ఐఇఆర్టీ యశోదకు అవార్డు ప్రదానం

ప్రజాభూమి, వేంపల్లె




స్వచ్ఛంద సేవకులు సమాజానికి ఉపయోగపడే మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని టిడిపి నేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయచోటి పిసిఆర్ ఫంక్షన్ హాల్ లో సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో వివిధ రంగాల్లో ప్రత్యేకత చూపిన సేవకులకు అవార్డులు ప్రదానం చేశారు. స్థానిక భవిత దివ్యాంగ కేంద్రం ఐఈఆర్టీ యశోదకు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జాతీయ సోషియల్ సర్వీస్ అవార్డు లభించింది. అలాగే శాలువతో ఘనంగా సత్కరించారు. అవార్డు దక్కడం సంతోషాన్ని కలిగించిందని ఆమె తెలిపారు. స్థానిక ఎంఇఓలు జాఫర్ సాదీక్, స్టాలిన్ ఐజాక్ లు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ శివరాజు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు
### - మాజీ ఆప్కాస్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



నేటి బాలలే రేపటి పౌరులని మాజీ ఆప్కాస్ బోర్డ్ మెంబర్, డాక్టర్ ప్రసాద్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. గురువారం చిల్డ్రన్స్ డే సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని లిటిల్ ఏంజెల్ స్కూల్లో బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఆయనకు పిల్లలపై ఉన్న అమితమైన ఇష్టాన్ని నేడు బాలల దినోత్సవం వేడుకలుగా జరుపుకోవడం హర్శించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండి మంచి చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించి దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆట పోటీలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రంగాచారి, టీచర్ ప్రసాద్, ట్రస్ట్‌సభ్యులు సతీష్, నాని, వంశీ, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రజభూమి, పులివెందుల



విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి అని వాసవి క్లబ్ అధ్యక్షుడు సగళా మహేంద్ర బాబు అన్నారు గురువారం పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు ముందుగా నెహ్రూజీ చిత్రపటానికి పుష్పగుచ్చలు ఉంచి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం రావాలని అప్పుడే విజయం వరిస్తుందని అలాగే చదువులతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలన్నారు అనంతరం ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు, చదువులో రాణించిన విద్యార్థినీ విద్యార్థులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులను అందజే శారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షు లు పబ్బతి దక్షిణామూర్తి,సెక్రెటరీ రొట్టెల వినోద్ కుమార్,ట్రెజరర్ మెంటా హరికిషన్, ఉపాధ్యాయు లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో 3వ రోజు పవిత్రోత్సవాలు
### - ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, ప్రధాన అర్చకులు కేసరిస్వామి

ప్రజాభూమి, చక్రాయపేట



తిరుమలకు చెందిన వేద పండితులు రామానుజాచార్యులు వారి శిష్య బృందంచే గండి క్షేత్రంలో 3 వ రోజు ఘనంగా పవిత్రో త్సవములు నిర్వహించినట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి నేతృత్వంలో స్వామివారికి త్రికాల ఆరాధన, మాన్యుసూక్త హెూమం, పంచముఖ హనుమాన్ మూలా మంత్ర హెూమం, పవిత్ర సమర్పణ, లఘు పూర్ణాహుతి, సింధూర అర్చన, పంచసూక్త హెూమం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు రఘుస్వామి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జవహర్ లాల్ నెహ్రూ కి ఘన నివాళి
### - ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల. యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశపు మొట్ట మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల. యోగాంజనేయులు నాయకత్వంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారిని తొలగించడంలో మరియు ఆధునిక భారతదేశ నిర్మాణంలో నెహ్రూ పాత్ర అమోఘమని కూడా ముఖ్యుడని కొనియాడారు. తదనంతరం ముఖ్య వక్తగా చరిత్ర అధ్యాపకుడు బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ విద్యాభ్యాస అనంతరం స్వాతంత్ర ఉద్యమం వైపు దృష్టి మళ్లించి స్వాతంత్ర ఉద్యమ నాయకుల్లో అగ్ర నాయకుడిగా స్వాతంత్రాన్ని సాధించడంలో నిర్మాణాత్మమైన పాత్రను పోషించారని పేర్కొన్నారు. అంతేకాకుండా స్వాతంత్ర అనంతరం భారతదేశ ఆంతరంగిక పటిష్టతతో పాటు విదేశాంగ విధానంలో పంచశీల సూత్రాలు, అలీనోద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించి భారతదేశాన్ని ప్రపంచ పటంలో ముఖ్యమైన దేశంగా నెహ్రూ నిర్వహించిన పాత్ర నేటి విద్యార్థులు సమాజము గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు గంగాధర్, డాక్టర్ నాగలక్ష్మి దేవి, మాధవరావు, డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మల్లేశ్వరమ్మ, పీడి తేజేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ సందర్భంగా శ్రీ వైష్ణవి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి పోరుమామిళ్ళ




శ్రీ వైష్ణవి ఇంగ్లీషు మీడియం పాఠశాల యందు 13, 14 తేదిలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఆర్.వి రామకృష్ణ మాట్లాడుతూ. మన మాజి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రు జన్మదిన సందర్భంగా మనం ఇప్పుడు బాలల దినోత్సవం జరుపుకుంటున్నాము. నెహ్రులాగా ఎదగాలి అంటే బాగా చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు. దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన "యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తి'గా మార్చే యంత్రాన్ని ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా వచ్చిన డిఇపి. డీఈవో జి. రాజ్ పాల్ చారిరెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి నైపుణ్యంతో కూడిన విద్య ఎంతో అవసరం, ఇలాంటి విద్యనే మన నెహ్రు ఆశించారు. అలాగే శెహ్రు జీవిత విశేషాలను వివరించి, శ్రీ వైష్ణ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆర్. కళ్యాణి మాట్లాడుతూ నేటి కాలంలో విద్యతో పాటు జీవన నేపు నైపుణ్యాలు పెంపొందిచాలని దాని కోసం మన పాఠశాలలో విద్యార్థులతో స్టాల్స్, గేమ్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అని తెలిపి విద్యార్థులకు బహనుతులు అందించారు. దీనిలో భాగంగా పాఠశాల ఇన్చార్జ్ శ్రీ కేశవరాయుడు మరియు నమిత అలాగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాభూమి, వేంపల్లె

అయ్యంకి వెంకటరమణయ్య జ్ఞాపకార్థం 1968 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జరిగే గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయని గ్రంథాలయశాఖాధిపతి పొట్లన్న మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల. యోగాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులలో అభ్యసనం పట్ల అవగాహన కల్పించడానికి ఈ గ్రంథాలయ వారోత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని, గ్రంథాలయాలు జ్ఞానాన్ని అందించే బండగారాలని వీటిని సద్వినియోగం చేసుకోవడం విద్యార్థుల బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు తల్లి వలె లాలిస్తాయి, తండ్రి వలె ఆదేశిస్తాయి, గురువు వలె బోధిస్తాయి మరియు మిత్రుని వలె ఆదుకుంటాయి గ్రంథాలయాలు మార్చే అద్భుత శక్తి గలవి, ఇవి దేశ అభ్యుదయానికి, సమాజ వికాసానికి మూల స్తంభాలుగా నేడు గ్రంథాలయాలు ఉన్నాయని అనడంలో అతిశ యోక్తి లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, చరిత్ర శాఖ అధ్యాపకులు బాలకొండ గంగాధర్, తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ లక్ష్మీగారి నాగలక్ష్మి దేవి, పీడి తేజేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నారాయణ పాఠశాల లో బాలల దినోత్సవం, స్పోర్ట్స్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రూరల్ సీఐ రమణ హాజరయ్యారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రు జయంతిని మనం నవంబర్14వ తేదీన చిల్డ్రన్స్ డే గా జరుపుకుంటాంఅని,అలాగే నెహ్రూ ని మరో పేరు చాచాజి అని కూడా పిలుస్తారు అని ఆయన ఎంతో మృదు స్వభావం కలిగిన వాడని, ఆయనకు పిల్లలు అంటే చాలా ఇష్టమని వివరించారు,ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవా లని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు,ఆటలు శరీర ఆరోగ్యానికి వ్యాయామం అని ఆటలు ఆడటం వలన శరీరం దృడంగా తయ్యారవడానికి ఈ ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయని,ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థులకు కేవలం విద్యకే ప్రాధాన్యత ఇవ్వకుండా ఇలా ఆటల్లో పాల్గొనేలా పిల్లలని ప్రోత్సహించాలని ఆకాంక్షించారు, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజే శారు, ఈ కార్యక్రమంలో ఏజిఎం కిరణ్ కుమార్ , పాఠశాల ప్రిన్సిపాల్ హరిత ,అకడమిక్ డీన్స్ భాస్కర్ , త్రివేణి ,ఇ ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ అంజనా దేవి , ఇ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ శ్రావణి , ఏవో బాబావలి, ఉపాధ్యాయిని ఉపాద్యాయులు, విద్యా ర్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి 10,000 ఆర్థిక సహాయం
### టిడిపి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజక వర్గం వేముల మండల పంచాయతీలోని శేషన్న గారికి పల్లె గ్రామఅభివృద్ధి లో భాగంగా రామాలయ నిర్మాణానికి టిడిపి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తు లు మాట్లాడుతూ మైసూరా రెడ్డి గ్రామాభివృద్ధి కోసం ఎన్నో సహాయ సహకారాలు అందించారని వాటిలో భాగంగా రామాలయ నిర్మాణానికి కూడా 10000 రూపాయలను ఆర్థిక సహాయం అందించ డం ఆయన గొప్ప మనసుకు భగవంతుడు ఆశీర్వదించాలని మనసారా కోరుకోవడం జరుగుతుందని గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి ఎంపీడీవో ముకుంద రెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు




మండల పరిధిలో ని పంచాయతీలలో ఉన్న గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలంటే ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో ముకుంద రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని 19 పంచాయతీల సర్పంచులకు, అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటూ నిధులు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలన్నారు, అంతకు ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు అలంకరించి, వందేమాతరం గీతాలాపన గావించారు. గాంధీజీ కలలుగన్న గ్రామాభివృద్ధి జరగాలంటే ప్రణాళిక రూపొందించుకుని పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బడుగు ఉమాదేవి, మండల ఉపాధ్యక్షులు పాలగిరి వీర రేణుక, వెన్నపూస పుష్పలత, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, ఈఓఆర్డీ వీరభద్రుడు, వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం
### - టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి పట్టణంలో స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వం స్వీకరిస్తున్నారని మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. స్థానిక వివేకానంద రెడ్డి నగర్, గాజులపేట తదితర ప్రాంతాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి 500 మందికి సభ్యత్వం ఇచ్చినట్లు ఆయన చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని అన్నారు. నియోజక వర్గ అభివృద్దే ధ్యేయంగా గా పని చేస్తున్న పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి సూచన మేరకు ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు సభత్వ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉండాలని భావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు భీమాను ప్రవేశ పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోనేటి నారాయణ, రాజుల పవన్ కుమార్, నల్లాగు సురేష్, కొండేటి మణి, పాల్గొన్నారు.

## అమెరికాలోని చార్లెట్ లో తెలుగువారితో కలిసిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అమెరికాలోని చార్లెట్ లో మన తెలుగు ఎన్ఆర్ఐ లతో గురువారం కలసి మాట్లాడిన పోతిరెడ్డి నాగార్జునరెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఏపీ ఈ సందర్భంగా ఎన్నారైలు మాట్లాడుతూ జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయి ఉంటే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చందేదని. సంక్షేమ పథకాలు అందరికీ సక్రమంగా వచ్చి ఉండేవన. ఇప్పుడు ప్రజలందరూ జగనన్న ముఖ్యమంత్రి కానందున బాధపడుతున్నారని వారు అన్నారు అని నాగార్జున రెడ్డి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక గ్రామసభలు.
### - తహసిల్దార్ సౌజన్య లక్ష్మి.

ప్రజా భూమి, లేపాక్షి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక గ్రామసభలు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామ సచివాలయంలో ప్రత్యేక గ్రామసభ తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామూహిక గ్రామ సమస్యలతో పాటు ప్రజా సమస్యలను అర్జీల రూపంగా తమకు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కంచి సముద్రం గ్రామసభలో భూ సర్వే కోసం ఒక అర్జీ, ఇళ్ల మంజూరు కోసం రెండు, పెన్షన్ల కోసం 13 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీలమ్మ, టిడిపి నాయకులు శ్రీరామిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా రామాంజనేయులు

ప్రజాభూమి, తాడిపత్రి:



ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా గురువారం ఎల్లన్న గారి రామాంజ నేయులు నియామి తులైనారు. ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రామాంజనేయులు విలేఖరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బీజేపీ పెద్దలు, రజక సమాజం కొరకు మరింత పనిచేయడానికి తనకు ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా భాగస్వామ్యం చేశారని తెలిపారు. అత్యంత వెనుకబడిన రజక సమాజం అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు సహాయ సహకారాలు అందించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రోంగల గోపి శ్రీనివాస్,బిజెపి రాష్ట్ర కార్యదర్శి,రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి,బిజెపి కర్నూలు జిల్లా ఇన్ ఛార్జ్ జంగంరెడ్డి అంకాల్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్, బిజెపి కుటుంబ సభ్యులకు,కూటమి నాయకులకుప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తెలిపారు.

## బాల బాలికలకు పరుగు పందెం

ప్రజాభూమి, తాడిపత్రి



భారత మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినమైన జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జేసీ ప్యామిలీ వారి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో బాల, బాలికలకు మూడు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు. స్థానిక సిబి రోడ్ లోని మార్కెట్ యార్డ్ నుంచి గాంధీ సర్కిల్ వరకు బాల, బాలికల పరుగు పందెం ఏర్పాటు చేశారు. గాంధీ సర్కిల్ లో మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. అనంతరం తాడిపత్రి పట్టణంలోని బాల బాలికలకు నిర్వహించిన మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో గెలిచిన వారికి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయంలో బాలల దినోత్సవం.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జయసింహరాజు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్స వాలు గురువారం ప్రారంభ మయ్యాయి. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం నవంబర్ 14వ తేదీని పురస్కరించుకొని దివంగత ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారి జయసింహరాజు మాట్లాడుతూ, నెహ్రూ ప్రధానిగా భారతదేశ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాలతో సత్సం బంధాన్ని పెంపొందించుకునేందుకు ఆయన చేసిన కృషి అనంతమన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ భారత దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులతో గ్రంథాలయ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## 18న హిందూపురంలో జాబ్ మేళా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 18వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్య మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ బాబు, నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలిపారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే జాబ్ మేళాలో మూడు ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.14,000 నుండి రూ.25,000 జీతం చెల్లించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు శ్రీ సత్య సాయి, అనంతపురం, హిందూపురం, బెంగళూరు ప్రాంతాలలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయో డేటా తో పాటు , ఆధార్ కార్డ్, విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం 9 గంటలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఇతర పూర్తి వివరాల కోసం ఈ క్రింది నెంబర్ 7989888299 సంప్రదించాలని తెలిపారు.

## మినీ సెంటర్ లను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలి

-వేతనాలు పెంచాలి, సెలవులు మంజూరు చేయాలి

-అధికారులకు విన్నవించిన అంగన్వాడీలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలని గురువారం సిఐటియు అనుబంధంగా ఉన్న అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాళ్లు మాట్లాడుతూ, గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఎన్నో సేవలు అందించడం జరుగుతోందన్నారు. దీని ద్వారా అటు వర్కర్లకు ఇటు హెల్పర్లకు తీవ్ర పనిభారం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మినీ వర్కర్లకు పదోన్నతులు కల్పించాలన్న నిబంధనలు ఉన్న సక్రమంగా అమలు చేయడం లేదని వాపోయారు. అత్యవసర సమయాల్లో, వేసవిలో మినీ వర్కర్లకు ఎలాంటి సెలవులు మంజూరు చేయడం లేదని పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు ఏమాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించేందుకు గతంలో 42 రోజులపాటు సమ్మె చేసిన సందర్భంగా హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు అమలు చేయ లేదన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే సర్వే పూర్తి చేసిన పదోన్నతులు మాత్రం దక్కలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మార్చుతూ ఉత్తర్వులు ఇవ్వాలని, మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు పెంచడంతోపాటు వేసవి సెలవులు మంజూరు చేయాలన్నారు.

ఖాళీగా ఉన్న మినీ వర్కర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. గ్రేడ్ -2 సూపర్ వైజర్ పోస్టులలో మినీ వర్కర్లకు అవకాశం కల్పించాల న్నారు. 42 రోజులపాటు జరిగిన సమ్మె మినిట్స్ అమలు చేయాలని కోరారు. దీనికి తోడు సర్వీస్ లో ఉంటూ చనిపోయిన అంగన్వాడీ ఉద్యోగుల మట్టి ఖర్చుల జీవోను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు ఆయా సిడిపిఓ కార్యాలయాల్లో వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు లావణ్య, శిరీష, శైలజ, సిఐటియు నాయకులు రాముతో పాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రేపటి భవిష్యత్తు బాలలదే

### బాలల దినోత్సవ వేడుకల్లో అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడికి అనుగుణంగా రేపటి భవిష్యత్తు బాలల చేతుల్లోనే ఉందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రేమ సదన్ లో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు మిగిలిన రంగాల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మనిషి మనుగడకు నడవడిక ఎంతో ప్రధానమన్నారు. మంచి నడవడికతో ముందుకెళ్లి కీర్తి ప్రతిష్టలు సంపాదించుకోవాలని తెలిపారు. చదువులో సంపాదించే మార్కుల కంటే ఉత్తమ నడవడికతో గుర్తింపు పొందడం ఎంతో ముఖ్యమన్నారు. సత్య సాయి చూపించిన మార్గంలో ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రేమ సదన్ నిర్వాహకులు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను న్యాయమూర్తి అభినందించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు సుదర్శన్, నవేరా, సంతోషి కుమారి, లోక్ అదాలత్ శారద, ప్రేమ సదన్ ప్రతినిధులు మధుసూదన్ రావు, రామ్ కుమార్ పాల్గొన్నారు.

## నిరసన ర్యాలీని అడ్డు కోవడం పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చ

-పేదలను నిర్వాసితులను చేసిన రెవెన్యూ, పోలీస్ అధికారులపై చర్యలు చేపట్టాలి

-నిరసన ర్యాలీలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పోలీసులు చట్టాన్ని ఉల్లఘించి సొంతిల్లు లేని వీరు పేదలు వేసుకున్న గుడిసెలను అర్ధరాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు కర్కశంగా జెసిబిలను పెట్టి తొలగించి, 446 కుటుంబాలను నిర్వాసితులను చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆరోపించారు. గుడిసెలు తొలగించి ఆరు రోజులు అవుతున్నా ఈ విషయంపై ఎందుకు నోరు విప్పడం లేదని ఎమ్మెల్యేను ఉద్దేశించి సిపిఎం నాయకులు ప్రశ్నించారు. పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడాన్ని నిరసిస్తూ గత ఐదు రోజులుగా రెవెన్యూ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పేదలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్నారు.

నిలదీశారు. అయితే అధికారులు ఎవరూ స్పందించక పోవడంతో గు రువారం సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ ఆధ్వర్యంలో నిర్వాసితులు తహసీల్దార్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే బాలకృష్ణ ఇంటి వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకోవడానికి యత్నించారు. మహిళలు ప్రతిఘటిస్తూ బాలయ్య ఇంటి వరకు ర్యాలీ చేపట్టారు. నివాసం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ తో పాటు సిపిఎం నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో, మహిళలు అని కూడా చూడకుండా నిర్దాక్షణంగా వారి నివాసాలను కూల్చి నిరాశ్రయిలను చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి మహిళలు ఇంటి సామానులు, నిత్యావసర సరుకులు బయటకు తీసుకుంటామని పోలీసుల కాళ్లు పట్టుకున్నా వారిని ఈడ్చి పారేయడంతో పాటు అడ్డు వచ్చిన వారిని అరెస్టు చేసి వివిధ స్టేషన్ లకు తరలించారని,పోలీసులు నిర్దాక్ష్యణంగా ప్రవర్తించడంతో సుమారు రూ.1.50కోట్లు ఆస్తి నష్టం జరిగిందన్నారు. శాంతియుతంగా ర్యాలీగా బాలయ్య ఇంటి వద్దకు వెళుతుంటే పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి నేలమట్టం అయినా గుడిసె వాసులకు పునరావాసం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, స్థానిక సిఐటియు నాయకులు రాము, పరిగి సిపిఎం నాయకులు కిరణ్, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు జ్యోతమ్మ, నసీం తాజీ, సరస్వతి, సుమేరా, రాయుడు, రామాలజి, నరసింహ, ఆచారి, లక్ష్మీదేవితో పాటు పెద్ద ఎత్తున బాధితులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం రోజు చిన్నారుల పస్తులు!!!

### - ఎంజీఎం పాఠశాలలో ఉడికి ఉడకని అన్నం

### - చేసిన అన్నాన్ని పారేసిన ఏజెన్సీ నిర్వాహకులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్




చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించి.... వారి ఎదుగుదల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. అయితే బాలల దినోత్సవం రోజే పట్టణంలోని ఎం జి ఎం పాఠశాలలో ఉడికి ఉడకని మధ్యాహ్న భోజన అన్నాన్ని విద్యార్థులు తినలేక పస్తులు ఉండాల్సిన దుస్థితి గురువారం జరిగింది. పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో గతంలో ఉన్న మధ్యాహ్న భోజన ఏజెన్సీని ఇటీవల మార్పు చేశారు. ప్రతిరోజు సుమారు 600 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేసి అందించాల్సి ఉంది. ప్రతిరోజు సుమారు 50 కేజీల బియ్యాన్ని వండాల్సి ఉన్నప్పటికీ కనీసం 15 కేజీల బియ్యాన్ని సైతం వండడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వండే కాస్తో, కూస్తో బియ్యాన్ని సైతం సరిగా వండడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాలల దినోత్సవం రోజు పాఠశాలల్లో మరింత నాణ్యతగా వండాల్సిన భోజన ఏజెన్సీ నిర్వాహకులు వారి నిర్లక్ష్యాన్ని వీడలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ఉడికి ఉడకని అన్నాన్ని విద్యార్థులు తినలేక పారేశారు. మిగిలిన అన్నాన్ని భోజన ఏజెన్సీ నిర్వాహకులు పశువుల కోసం తరలించినట్లు తెలుస్తోంది. ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అధికార పార్టీ నేతలు కావడంతో వారిపై కనీస చర్యలు సైతం తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యంను వివరణ కోరగా బాలల దినోత్సవం కావడంతో విద్యార్థులు ఎవరూ తినకపోవడం వల్ల మిగిలిన అన్నాన్ని ఏజెన్సీ నిర్వాహకులు బయటకు తరలించారన్నారు. ఈ విషయంలో అధికార యంత్రాంగం తగిన చర్యలు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

-వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు






ప్రజాభూమి, హిందూపురంటౌన్

స్వాతంత్ర సమరయోధులు, భారత తొలి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని వివిధ పాఠశాల, కళాశాలల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. పాంచజన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు, నందకుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, అభం శుభం తెలియని పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని అభివర్ణించారు. కిరికెర వద్ద ఉన్న ఎల్ ఆర్ జి విద్యాలయంలో నర్సరీ చిన్నారులు వివిధ వేషధారణతో అలరించారు. వీరితో పాటు పాఠశాల విద్యార్థులు పాటలు, నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.అదే విధంగా ప్లాస్టిక్ నిషేదంపై యూకేజి విద్యార్థిని సాత్విక ప్రసంగించిన తీరు అందరిని విశేషంగా ఆకర్షించింది. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తీర్ణులైన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి బాలసుందరం, హెచ్ఎం ప్రసాద్, ఎ ఓ సంజీవ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆర్మన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ రియాజ్, హెచ్ఎం న్యామతున్నీసా, వివేకానంద మిలీనియం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బైసాని రాంప్రసాద్, రినాల్డ్ ఇంగ్లీష్ మీడియంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ముస్తఫా అలీఖాన్, హెచ్ఎం బీబీ జాన్, మనస్వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ మల్లికార్జున, హెచ్ఎం నాగరత్న, బాలయేసులో జరిగిన కార్యక్రమంలో బలరామిరెడ్డి, శారద, ప్రతాప్రెడ్డి, సువర్ణభారతి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీలకంఠరెడ్డి, దీప్తి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అబ్రహం కుట్టి అంకుల్, దీపు, లూసి, వేణు విద్యావిహార్ లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు వేణుగోపాల్ పాల్గొన్నారు. నారాయణ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్, భరతనాట్యం, కోలాటం వంటి ముత్యాలతో పాటు చిన్నారులు ఇచ్చిన వివిధ సందేశాలు ఆ హుతులను ఆకట్టుకున్నాయి. పాంచజన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సుపరిటెండెంట్ విజయేంద్ర, హెచ్ఎం గాయిత్రి, ఎహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నారాయణ ఈ టెక్నో పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఏజీఎం రమేష్ బాబు, ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, ఏఓ నవీన్ కుమార్, అకాడమిక్ డీన్ పరమేష్, వైస్ ప్రిన్సిపాల్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు. నారాయణ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకుమార్, ఎఓ ముత్యాలన్న, వైస్ ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, శిల్పవాణి, తస్వీన్, రేణుక దేవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బైకు ఢీకొని ఇరువురికి గాయాలు

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక జమ్మలమడుగు ముద్దనూరు జాతీయ రహదారిలో గురువారం ట్రాక్టర్ బైకు ఢీకొని బాబు, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చూసినవారు తెలిపిన సమాచారం మేరకు ముద్దనూరు వైపు నుండి బైకు జమ్మలమడుగు వైపు వెళుతుండగా అదే సమయంలో ఎత్తులోటకట్ట సమీపంలో ఉన్నజగనన్న కాలనీ సమీపంలో ఉన్న పొలాలకు వెళ్లే రహదారి నుండి హైవే రోడ్డుకు వస్తున్న ట్రాక్టర్ ను బైక్ ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి అని తెలిపారు. వెంటనే 108 సమాచారం ఇవ్వడంతో ఆ వాహనం ద్వారా జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677